# ఏసీబీ వలలో మరో అవినీతి తిమింగలం

- రూ.15 లక్షల రూపాయలు లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డ కూకట్‌పల్లి జోనల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ చిన్నారెడ్డి



వివరాలు 4లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
గురువారం 5, ఫిబ్రవరి 2026
www.prajajyothinews.com
పేజీలు :10




- వెంచర్‌లోని పార్క్ స్థలంపై కన్నేసిన కబ్జారాయళ్ళు
- పార్కుస్థలం ఆక్రమించి 5 అంతస్తుల భవనం నిర్మాణం
- ఆక్రమించి నిర్మించిన పవనాన్ని సీజ్ చేసిన హైడ్రా అధికారులు

## మణికొండలో హైడ్రా అధికారులు

# కొరడా



రాజేంద్రనగర్, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి) మణికొండ వెంకటేష్ కాలనీలోని అక్రమ నిర్మాణ భవనంపై హైడ్రాధికారులు కొరడా ఝూలిపించారు. ఆక్రమణకు గురైన స్థలంలో నిర్మించిన ఐదు అదంతస్తుల భవనాన్ని హైడ్రా అధికారులు సీజ్ చేశారు.వివరాల్లోకి వెళితే రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని నార్సింగి సర్కిల్ మణికొండ శ్రీవెంకటేశ్వర కాలనీలో ప్రజా అవసరాల కొరకు వదిలిన స్థలాలపై జరిగిన ఆక్రమణల వ్యవహారం వెలుగులోకి వచ్చింది.హైడ్రా అధికారుల పరిశీలనలో కమ్యూనిటీ హాల్ స్థలానికి సంబంధించిన ఎల్ఆర్ఎస్ నకిలీ అని గుర్తించారు. 1996 టెంటేటివ్ లేఅవుట్ను ఆమోదించబడిన లేఅవుట్గా చూపిస్తూ, లేఅవుట్లో ఉన్న ప్లాట్ల

వివరాల3లో..



## మోండా డివిజన్‌లో అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష:ఎమ్మెల్యే శ్రీగణేష

బోయిన్ పల్లి, ఫిబ్రవరి 04. (ప్రజా జ్యోతి) : జిహెచ్ఎంసి పరిధిలోని మోండా డివిజన్‌లో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై బుధవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తన కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్

వివరాలు2లో..

## బస్తీలో సమస్యల పరిష్కారమే ధ్యేయం

- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- కాటేదాన్ డివిజన్‌లో అధికారులతో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బస్తీ పర్యటన
- కాటేదాన్ డివిజన్‌లోని బస్తీలలో పర్యటించి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

వివరాలు 3లో..





## మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

వివరాల7లో..

# మల్లికార్జున్ నగర్ మణికంఠ కాలనీ హిందూ స్మశాన వాటిక అభివృద్ధికి హామీ



**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 04.(ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ పరిధిలోని మల్లికార్జున్ నగర్ కాలనీ రోడ్ నెంబర్--4లో ఉన్న మణికంఠ కాలనీ మాల బస్తి హిందూ స్మశాన వాటికలో మౌలిక వసతుల అభివృద్ధి చేపట్టాలని స్థానికులు కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ గారిని కోరారు. స్మశాన వాటికలో షెడ్డు, టాయిలెట్లు, కాష్టం షెడ్డు తదితర సదుపాయాలు కల్పించాలని కమిటీ సభ్యులు విన్నవించడంతో స్పందించిన ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ బుధవారం కమిటీ సభ్యులతో కలిసి స్మశాన వాటికను పరిశీలించారు. పర్యటన సందర్భంగా అక్కడ అవసరమైన అన్ని సౌకర్యాలను గుర్తించి, త్వరలోనే అభివృద్ధి పనులు పూర్తి చేసి స్మశాన వాటికను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని కమిటీ సభ్యులకు, బస్తీ వాసులకు కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, బీఆర్ఎస్ నాయకులు గడ్డం నర్సింగ్ రావు, బుర్రి యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్ యాదవ్, ఉదయ్ పాల్గొన్నారు. అలాగే కమిటీ సభ్యులు ప్రదీప్ కుమార్, సత్యనారాయణ, రామారావు, నర్సింగ్ రావు, సూరజ్, ఉమేష్, సత్తి, లక్ష్మమ్మ, పవన్, సత్యనారాయణ, కృష్ణవేణి, అశోక్, ముత్యాలు, లక్ష్మి, విజయమ్మ, అనంతలక్ష్మి, అనిల్, చిన్న, నర్సింగ్, రాజు తదితరులు మరియు బస్తీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# న్యాయవాది స్వప్ననీ హత్య చేసిన వ్యక్తులను ఎన్కౌంటర్ చేయాలి

### - లాయర్స్ ఫోరం అధ్యక్షుడు న్యాయవాది నర్రి స్వామి




**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** రంగారెడ్డి జిల్లా కోర్టు ఆవరంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హైకోర్టు ప్రముఖ న్యాయవాది స్వామి కురుమ న్యాయవాదుల సమక్షంలో మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం వచ్చి 80 సంవత్సరాలు పూర్తి అవుతున్న మహిళకు స్వేచ్ఛ జీవితాన్ని అందించలేకపోతున్నాం అందులో మహిళా న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్నటువంటి ప్రాక్టీసింగ్ న్యాయవాదిని మర్డర్ చేయడం అంటే చాలా దుర్మార్గం మర్డర్ చేసిన వ్యక్తులను వెంటనే ఎన్కౌంటర్ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి న్యాయవాదుల రక్షణ చట్టాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నాం అన్నారు సీనియర్ న్యాయవాది సదానందం మాట్లాడుతూ హత్య చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి నర్రి స్వామి చెప్పినట్లు ఎన్కౌంటర్ చేయాలి అన్నారు సీనియర్ న్యాయవాదులు సత్యనారాయణ రెడ్డి, వినోద్ కుమార్, మహేష్ బాబు, మల్లేష్ కురుమ, గాయత్రీ స్వప్న తదితరులు పాల్గొన్నారు

# సిద్ధి వినాయక హిల్స్ కాలనీలో 19.00 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం

### - కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** బి. యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సిద్ధి వినాయక హిల్స్ కాలనీలో 19.00 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్లును బి. యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగింది ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం కొరకు 19.00 లక్షల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందని అట్టి రోడ్లు పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని మరియు దశలవారీగా కాలనీలోని ప్రతి అభివృద్ధి మరియు సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సుబ్బారావు యాదవ్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ గీతారాణి, ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి, కోశాధికారి సుధాకర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి ప్రసాద్, రామిరెడ్డి, సలహాదారులు కైలాస వతి, భాస్కర్, బ్రహ్మయ్య , కార్యవర్గ సభ్యులు సంపత్ కుమార్, వెంకటేశ్వరరావు, శ్రీకాంత్,భారతి



మరియు పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి గంగం ప్రేమ్ నాథ్, విష్ణువర్ధన్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్ మరియు తదితరులు ఉన్నారు.

# రామన్నగూడ వార్డులో జోరుగా శంకర్ ప్రచారం

### - కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకే ఓటు అంటున్న వార్డు ప్రజలు
### - వార్డు అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా
### - కాంగ్రెస్ అభ్యర్థి నడిమోల్ల శంకర్





**చేవెళ్ల, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని రామన్నగూడ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నడిమోల్ల శంకర్ ఎన్నికల ప్రచారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు, మహిళలు, యువకులు, పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని శంకర్‌కు మద్దతు తెలుపుతున్నారు. ప్రచారం సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. వార్డు సమగ్ర అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ, తాగునీటి సౌకర్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను గుర్తించి పరిష్కార దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా సేవలు అందిస్తానని పేర్కొన్నారు. గ్రామ మాజీ సర్పంచ్ గా గ్రామంలో ఎమ్మెల్యే సహకారంతో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశానన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే పార్టీ ధ్యేయమని తెలిపారు. ప్రభుత్వం ద్వారా అందే పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా చర్యలు తీసుకుంటానన్నారు. వార్డు ప్రజలు చేతి గుర్తుకే తమ మద్దతు ఉంటుందని, అభివృద్ధి కోసం నడిమోల్ల శంకర్‌ను గెలిపిస్తామని తెలిపారు. ప్రచార కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మోండా డివిజన్‌లో అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష: ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 04. (ప్రజా జ్యోతి) :** జిహెచ్ఎంసి పరిధిలోని మోండా డివిజన్‌లో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై బుధవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తన కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ శాఖలు మరియు హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులతో కలిసి డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనుల తీరును ఎమ్మెల్యే సమీక్షించారు. ముఖ్యంగా మంచినీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడం, నాలాల అభివృద్ధి, మౌలిక వసతుల పనులపై అధికారులకు తగిన సూచనలు, సలహాలు అందించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా సమన్వయంతో పని చేయాలని, అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం లేకుండా వేగంగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో నార్త్ జోన్ డిప్యూటీ కమిషనర్ డాకు నాయక్, ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఇంజనీర్ దీపిక, అసిస్టెంట్ ఇంజనీర్ వరుణ్ దేవ్, టౌన్ ప్లానింగ్ ఏసిపి శ్రీనివాస్, హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులు వినోద్, స్రవంతి, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

# రూ. 10 లక్షలతో సీవరేజ్ పనుల ప్రారంభం.

### సీవరేజ్ సమస్యకు పరిష్కారంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ చర్యలు



**బోయిన్‌పల్లి, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి):** మోండా డివిజన్ వెస్ట్ మారేడ్‌పల్లి పరిధిలోని నెహ్రూ నగర్‌లో సీవరేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగు పడింది. హెచ్ఎండబ్ల్యూఎస్ విభాగం ఆధ్వర్యంలో రూ. 10 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీవరేజ్ పనులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ బుధవారం భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కొంతం దీపికతో పాటు హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులు వినోద్, స్రవంతి పాల్గొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. నెహ్రూ నగర్ వాసులు ఎదుర్కొంటున్న సీవరేజ్ సమస్య త్వరలోనే పరిష్కారమవుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్.డి. నాగేష్ యాదవ్, నాయకులు సంతోష్ యాదవ్, బద్రీనాథ్ యాదవ్, వైష్ణవి యాదవ్, శేఖర్ ముదిరాజ్, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎం ఆర్ సి బి కిచెన్ రెస్టారెంట్ ప్రారంభోత్సవం

### కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ గద్దర్ నరసన్న



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** నాగోల్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ లో కొత్తగా ఏర్పాటు చేసిన మోడ్రన్ రైస్ చికెన్ బిర్యాని రెస్టారెంట్ ఘనంగా ప్రారంభోత్సవం జరిగింది కార్యమానికి ముఖ్య అతిథులుగా నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణా సురేంద్ర యాదవ్ నల్లగొండ గద్దర్ నరసన్నప్రారంభించినారు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ జీవితంలో చక్కటి ఆహారం ఎంతో ఆరోగ్యకరంగా ఉంటుందని అన్నారు నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారుఎం ఆర్ సి బి నిర్వాహకులు రామ్ కిషన్ రావువాసుదేవరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ నాగోల్ డివిజన్ పరిధిలో రుచికరమైన ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తున్నామని తెలియజేయుటకు చాలా ఆనందంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో విజయేందర్ రెడ్డి కాలనీవాసులు బంధువులు తదితరులు పాల్గొన్నారు

## కాలనీల సమస్యలు వెంటనే పరిష్కరించండి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి డిప్యూటీ కమిషనర్ డిసి వంశీ కృష్ణ తో కలిసి ప్రశాంత్ నగర్ కాలనీలో ఉదయపు మార్నింగ్ వాక్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రశాంత్ నగర్ కాలనీలోని రోడ్లు, డ్రైనేజీ సమస్యలు, హుడా పార్క్ పరిస్థితి, మరికొన్ని సమస్యలు ప్రత్యక్షంగా పరిశీలించారు. కాలనీ వాసులు కార్పొరేటర్ గారికి తమ సమస్యలను వివరించారు. ముఖ్యంగా కాలనీలో చెదిరిపోయిన రోడ్లు, సరైన డ్రైనేజీ లేకపోవడం వల్ల నిలిచిపోయే మురుగు నీరు, హుడా పార్క్ అభివృద్ధి అవసరం, అలాగే వీధి కుక్కల వల్ల ఎదురవుతున్న ఇబ్బందులు గురించి స్పష్టంగా తెలియజేశారు. ఈ సమస్యలపై కార్పొరేటర్ సంబంధిత అధికారులతో అక్కడికక్కడే చర్చించి, త్వరితగతిన పరిష్కార చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశం అశోక్ గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామారావు ఇంజనీర్ ఈఈ నాగేందర్ డీఈ కనకాయ వాటర్ వర్క్స్ ఏఈ సాయి శ్రీనివాస్ ఏఎంహెచ్ఓ నీలిమ ఎలక్ట్రికల్ డీఈ పవని ఏఈ విఘ్నేశ్వరి గారు, వర్క్ ఇన్‌స్పెక్టర్ రమేష్ పాల్గొన్నారు. అలాగే ప్రజాప్రతినిధులు మరియు కాలనీ సంఘ నాయకులుప్రశాంత్ నగర్ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి సెక్రటరీ యూవీఎన్ బాబు అభ్యుదయ నగర్ కాలనీ అధ్యక్షుడు గంగా రెడ్డి మల్లికార్జున్ నగర్ కాలనీ అధ్యక్షుడు నర్సి రెడ్డి క్రిస్టిన్ కాలనీ అధ్యక్షుడు హరిందర్ రెడ్డి గోపాల్ రెడ్డి, యుగేందర్ రెడ్డి, బాలాజీ నాథ్, నరసింహ రెడ్డి, గోవర్ధన్, అంజయ, రవి కాంత్, డీజేఎం రెడ్డి, శ్రీధర్ గౌడ్ తదితరులు మరియు పెద్ద సంఖ్యలో కాలనీ నివాసులు పాల్గొన్నారు.

## కొనగట్టు శివాలయంలో ఘనంగా బ్రహ్మోత్సవాలు



**చేవెళ్ల ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి):** చేవెళ్ళ మున్సిపల్ కేంద్ర ంలోని కొనగట్టు శివాల యంలో బుధవారం బ్రహ్మోత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి వారికి భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దంపతులు హోమాల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఆలయ ప్రాంగణాన్ని భక్తి మయంగా మార్చారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం రాత్రి ఆలయంలో భజన భక్తుల ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులని కాలరాస్తున్న నరేంద్ర మోడీ

**-తెలంగాణ మున్సిపల్ సంఘం ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసురత్నం**
**- శాస్త్రిపురంలో లేబర్ కోడ్ల రద్దు కోసం కార్మికులకు అవగాహన సమావేశం**
**- పాల్గొన్న తెలంగాణ మున్సిపల్ సంఘం ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసురత్నం**





**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి)** దేశంలో కార్మికుల శ్రమ దోపిడీకి చట్టబద్ధత కల్పించేందుకే కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం 4 లేబర్ కోడ్లను తీసుకువచ్చారని తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసురత్నం తీవ్రస్థాయిలో విమర్శించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శాస్త్రీపురం పరిధిలో రంగారెడ్డి జిల్లా మున్సిపల్ సంఘం (ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో లేబర్ కోడ్ల రద్దు కోసం కార్మికులకు అవగాహన సమావేశం నిర్వహించిన కార్యక్రమానికి ఏసురత్నం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భారత దేశంలోని కార్మికులు ప్రాణాలు అర్పించి రక్తం దారపోసి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను తీసుకురావడం ద్వారా కార్మికులను కట్టు బానిసలుగా మార్చే కుట్ర జరుగుతోందని మండిపడ్డారు. లేబర్ కోడ్లు అమల్లోకి వస్తే ఉద్యోగ భద్రత, జీతాల పెంపు, 8 గంటల పని విధానం, హక్కుల రక్షణ అన్నీ గాలికొదిలేసినట్లేనని అన్నారు. దేశంలోనే ఆదాని అంబానీ లాంటి బడా ఆర్థిక నేరగాళ్లకు, పెద్ద కార్పొరేట్ సంస్థలకు లాభపడేలా రూపొందించారూ, కార్మికులు మధ్యతరగతి ప్రజలు దీని వల్ల ప్రజల కొనుగోలు శక్తి తగ్గి దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతుందని హెచ్చరించారు. దేశంలోని రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు వ్యాపారాల్లోకి దిగిన తర్వాతే కార్మిక వ్యతిరేక చట్టాలు పుట్టుకొస్తున్నాయని ఆవేదన వెల్లుబుచ్చారు. లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేసే వరకు కార్మిక వర్గం పోరాటాలు ఉద్యమాలు ఆగవన్నారు, అవసరమైతే మరింత ఉధృతంగా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను కార్మికులంతా ఏకమై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి ఆనంద్, శ్రీకాంత్, విక్రం, అరుణ్ కుమార్, నర్సింగ్ రావు, జంగయ్య, లక్ష్మమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

# బస్తీలో సమస్యల పరిష్కారమే ధ్యేయం

**-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**
**- కాటేదాన్ డివిజన్‌లో అధికారులతో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బస్తీ పర్యటన**
**- కాటేదాన్ డివిజన్‌లోని బస్తీలలో పర్యటించి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**





**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి)** బస్తీలో సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అత్తాపూర్ సర్కిల్ కాటేదాన్ డివిజన్‌లోని శ్రీరామ్ కాలనీ, వెంకటేశ్వర నగర్, నేతాజీ నగర్ కాలనీలో బుధవారం జిహెచ్ఎంసి అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బస్తీల్లో పర్యటించి ప్రజలు నేరుగా అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఈ పర్యటనలో జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ అధికారులను వెంటపెట్టుకుని వెళ్లిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను అధికారులకు ప్రత్యక్షంగా చూపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బస్తీలలో మురుగునీరు నిలిచిపోకుండా డ్రైనేజీ పైపులైన్ల మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి ఎద్దడి రాకుండా వెంకటేశ్వర నగర్, నేతాజీ నగర్ వాసులకు క్రమబద్ధంగా మంచినీటి సరఫరా జరిగేలా చూడాలని వాటర్ వర్క్స్ అధికారులకు సూచించారు. పాడైపోయిన అంతర్గత రోడ్లకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి, నిధులు మంజూరు చేయిస్తామని బస్తీ వాసులకు హామీ ఇచ్చారు. ప్రజల ముంగిటకే పాలన అందించడమే మా లక్ష్యం అన్నారు. బస్తీల్లో మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి అలసత్వం వహించవద్దని అధికారులను ఆదేశించాను. శ్రీరామ్ నగర్, వెంకటేశ్వర నగర్, నేతాజీ నగర్ ప్రాంతాలను ఆదర్శ బస్తీలుగా తీర్చిదిద్దుతాం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వాటర్ వర్క్స్ ఏఈలు, పార్టీ ముఖ్య నాయకులు మరియు బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మణికొండలో హైడ్రా అధికారులు కొరడా

**-వెంచర్‌లోని పార్క్ స్థలంపై కన్నేసిన కబ్జారాయళ్ళు**
**-పార్కుస్థలం ఆక్రమించి 5 అంతస్తుల భవనం నిర్మాణం**
**- ఆక్రమించి నిర్మించిన పవనాన్ని సీజ్ చేసిన హైడ్రా అధికారులు**






**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి)** మణికొండ వెంకటేష్ కాలనీలోని అక్రమ నిర్మాణ భవనంపై హైడ్రాధికారులు కొరడా ఝులిపించారు. ఆక్రమణకు గురైన స్థలంలో నిర్మించిన ఐదు అదంతస్తుల భవనాన్ని హైడ్రా అధికారులు సీజ్ చేశారు. వివరాల్లోకి వెళితే రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని నార్సింగి సర్కిల్ మణికొండ శ్రీవెంకటేశ్వర కాలనీలో ప్రజా అవసరాల కొరకు వదిలిన స్థలాలపై జరిగిన ఆక్రమణల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. హైడ్రా అధికారుల పరిశీలనలో కమ్యూనిటీ హాల్ స్థలానికి సంబంధించిన ఎల్ఆర్ఎస్ నకిలీ అని గుర్తించారు. 1996 టెంటేటివ్ లేఅవుట్ను ఆమోదించబడిన లేఅవుట్గా చూపిస్తూ, లేఅవుట్లో ఉన్న ప్లాట్ల వివరాలను ఆధారంగా చేసుకుని భూకబ్జాదారులు ఇప్పటికే కమ్యూనిటీ హాల్, సెప్టిక్ ట్యాంక్ స్థలాలను ఆక్రమించినట్లు హైడ్రా అధికారులు గుర్తించారు. హైడ్రా పరిశీలనలో సెప్టిక్ ట్యాంక్ స్థలం విషయంలో అక్రమంగా హౌస్ నంబర్ అసెస్మెంట్ ఆధారంగా హెచ్ఎల్డీఏ అనుమతులు పొందినట్లు గుర్తించారు. అనంతరం జరిగిన విచారణలో సంబంధిత ఎల్ఆర్ఎస్ నకిలీ అని హెచ్ఎమ్ఎఏ నిర్ధారించినట్లు హైడ్రా అధికారులు తెలిపారు. ఈ పరిణామాల నేపథ్యంలో హైడ్రా అధికారులు ఇప్పటికే ఆక్రమణకు గురైన స్థలంలో నిర్మించిన ఐదు అంతస్తుల భవనాన్ని బుధవారం సీజ్ చేశారు. శ్రీ వెంకటేశ్వర కాలనీ అసోసియేషన్ సభ్యులు దాఖలు చేసిన కోర్టు రిట్ పిటిషన్ నేపథ్యంలో, హైడ్రా ద్వారా ఓపెన్ స్పేస్, సెప్టిక్ ట్యాంక్, కమ్యూనిటీ హాల్ స్థలాల పునరుద్ధరణ అంశం ప్రాధాన్యత సంతరించుకుంది.

# అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా

### - బిఆర్ఎస్ అభ్యర్థి తలారి యాదయ్య
### - 14 వ వార్డులో జోరుగా బిఆర్ఎస్ ప్రచారం



**చేవెళ్ల ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి):** ప్రజలు అవకాశం ఇచ్చి గెలిపిస్తే వార్డు అభివృద్ధి చేస్తానని బిఆర్ఎస్ అభ్యర్థి తలారి యాదయ్య అన్నారు. బుధవారం 14 వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి అభ్యర్థి తలారి యాదయ్య జోరుగా ప్రచారం నిర్వహించారు. అందర్నీ ఆప్యాయంగా పలకరిస్తూ ఆదరించి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వార్డు అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానన్నారు. మీలో ఒకడిగా.. మీ కష్టసుఖాలు తెలిసిన వాడిగా మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని మీ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు. వార్డులో మౌలిక వసతుల కల్పనకు మొదటి ప్రాధాన్యత ఇస్తానన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు పథకాలు అమలు చేశానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం చెందాయి అన్నారు. ప్రజలంతా మరోసారి కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. మున్సిపల్ అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ప్రజలంతా బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

## ప్రశాంతంగా ముగిసిన వెంకటేశ్వర స్వామి రథయాత్ర



**బోయినపల్లి, ఫిబ్రవరి 4. (ప్రజా జ్యోతి):** బోయినపల్లిలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన రథోత్సవం అంగరంగ వైభవంగా, భక్తుల భక్తి పారవశ్యంతో పాటు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. ఆలయ ప్రాంగణం నుంచి ప్రారంభమైన వైకుంఠపతి శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి శోభాయాత్ర దివ్య నామస్మరణల మధ్య బోయినపల్లి న్యూ సిటీ కాలనీల గుండా సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనంతో ఆనందోత్సాహాలను వ్యక్తం చేశారు. రథయాత్ర సందర్భంగా బోయినపల్లి పోలీసుల భారీ బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలు సజావుగా కొనసాగాయి. ఈ కార్యక్రమానికి బేగంపేట్ ఏసీపీ గోపాల కృష్ణ మూర్తి, బోయినపల్లి ఇన్‌స్పెక్టర్ తిరుపతి రాజు హాజరై రథోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఏసీపీ గోపాల కృష్ణ మూర్తి మాట్లాడుతూ, ఉత్సవాలు సంస్కృతి--సంప్రదాయాలకు ప్రతీకలుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు. వేడుకలను సమర్థవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జంపన ప్రతాప్, ఎస్ఐలు శివశంకర్, నందిత తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా వెంకటేశ్వర స్వామి చక్రస్నానం



**బోయినపల్లి, ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి):** కలియుగ వైకుంఠంగా, పెద్దల తిరుపతిగా పేరు పొందిన బోయినపల్లి న్యూ సిటీ కాలనీలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా బుధవారం తుది అంకానికి చేరుకున్నాయి. ఆరు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో సాగిన ఉత్సవాలు చివరి రోజు చక్రస్నానంతో కన్నుల పండుగగా మారాయి. వేద పండితుల వేదమంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ భక్తుల హరినామ సంకీర్తనలు, నామస్మరణల మధ్య ప్రధాన అర్చకులు రంగనాథ చార్యులు, శ్రీకాంత చార్యులు ఆచార సంప్రదాయాల ప్రకారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడికి శతఘటాభిషేకం, చక్రస్నానం నిర్వహించారు. అనంతరం దూపదీప నైవేద్యాలు సమర్పించి, ఉత్సవ విగ్రహాలను గజమాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు. పూర్ణాహుతి అనంతరం స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి సికింద్రాబాద్ తాడ్‌బండ్ దేవస్థానం ఈఓ నరేందర్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ హాజరై స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం పుష్పయాగం, ఆరగింపు, రుత్విక్ సన్మానంతో ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. అనంతరం 16 రకాల ప్రసాదాలను స్వామివారికి నివేదించి భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నారాయణ, జగన్నాథం, యాదయ్య, ఆత్మనాధ రెడ్డి, రాంమోహన్ రావు, సాంభశివరావు, సుమంత్ రెడ్డి, నర్సింగ్ రావు, పెంట రెడ్డి, ధర్మవీరు, పవన్ స్వామి, దీపక్ సామీ, శ్రీధర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో మరో అవినీతి తిమింగలం

### - రూ.15 లక్షల రూపాయలు లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డ కూకట్ పల్లి జోనల్ సూపరిండెంట్ ఇంజనీర్ చిన్నారెడ్డి



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి) :** ఏసిబి అధికారుల చేతికి కూకట్ పల్లి లో అవినీతి తిమింగలం చిక్కింది. నేడు కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో సూపరిండెంట్ ఇంజినీర్ పి. చిన్నా రెడ్డి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకి చిక్కాడు. ఏసిబి అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... కూకట్ పల్లి జోనల్ కమిషనర్ పరిధిలోని అల్వాల్, కూకట్ పల్లి, మూసాపేట్ సర్కిళ్లలోని చెరువులలో గుర్రపుడెక్క, పూడికతీత పనులు చేపట్టిన ఓ కాంట్రాక్టర్ తనకు రావలసిన బిల్లుల కోసం సూపరిండెంట్ ఇంజినీర్ పి. చిన్నా రెడ్డిని సంప్రదించి తనకు రావలసిన కోటి 40 లక్షల రూపాయల బిల్లులను విడుదల చేయమని విజ్ఞప్తి చేశాడు. ఆ మొత్తాన్ని విడుదల చేసేందుకు తనకు 40 లక్షల రూపాయలు లంచం ఇవ్వాలని చిన్నా రెడ్డి డిమాండ్ చేయగా తాను అంత ఇచ్చుకోలేనని కాంట్రాక్టర్ తెలపటంతో 30 లక్షలకు తగ్గేది లేదని చిన్నా రెడ్డి తెలుపగా, తాను 30 లక్షలు సైతం ఒకే సారి ఇచ్చుకోలేనని విడతల వారిగా ఇచ్చేందుకు కాంట్రాక్టర్ సుముఖత వ్యక్తం చేశాడు. ఆ కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులకి ఫిర్యాదు చేయటంతో నేడు మొదటి విడతగా 15 లక్షల రూపాయలు, చిన్నా రెడ్డి వద్ద కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్న ప్రవీణ్ చేతికి అందజేస్తుండగా, ఏసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రంగారెడ్డి రేంజ్ ఏసిబి డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపారు.

## నేడు పడకల్‌లో రైతులకు అవగాహన సదస్సు



**తలకొండపల్లి ఫిబ్రవరి04 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామంలో నేడు రైతులకు ఉచిత అవగాహన సదస్సు గ్రామ పంచాయతీ వద్ద ఎర్పాటు చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉష,కెవికె కీటకాల శాస్త్రవేత్త హిమబిందు,వ్యవసాయ సంచాలకులు శోభారాణి,తలకొండపల్లి మండల వ్యవసాయ అధికారిని రేణుకా చక్రవర్తిని తదితరులు హాజరవుతున్నారని సర్పంచ్ తెలిపారు. ఈ అవగాహన సదస్సును రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు. శాస్త్రవేత్తలు తెలిపే విషయాలను రైతులు గ్రహించి వాటికి అనుగుణంగా వ్యవహరించాలని వారు కోరారు.

## బాలానగర్ లో 520 గ్రాముల గంజాయి పట్టివేత

### - నిందితులను ద్విచక్రవాహనాన్ని ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించిన ఎన్ఫోర్స్మెంట్



**బాలానగర్, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి) :** బాలానగర్ ప్రాంతంలో గంజాయి అమ్మకాలు జరుపుతున్న ఇద్దరిని రంగారెడ్డి ఎన్‌ఫోర్స్‌మెంట్ బీ–టీమ్ సీఐ సుబాష్ చందర్ నేత్రుత్వంలో ఏస్సై అఖిల్ సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. బాలానగర్ ఎక్సైజ్ సీఐ రమణయ్య తెలిపిన వివరాల ప్రకారం నిందితుల వద్ద నుంచి 520 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసు కున్నట్లు తెలిపారు. ఈ కేసులో మహ్మామద్ ఇఫ్రాన్, మేకల అనిల్ కుమార్‌ను అరెస్టు చేశారు. నిందితులను, గంజాయిని బైక్‌ను బాలానగర్ ఎక్సైజ్ స్టేషన్‌లో తదుపరి విచారణ నిమిత్తం అప్పగించినట్లు తెలిపారు.

## జీవితంపై విరక్తి చెందిన ఓ వ్యక్తి ఆత్మహత్య



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి) :** జీవితంపై విరక్తి చెందిన ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కూకట్ పల్లి ప్రశాంత్ నగర్ లో నివాసం ఉండే పి. శ్రీనివాస్ (40) ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం స్నేహితుడు ఉద్యోగానికి వెళుతున్నాను అని చెప్పి వెళ్ళడంతో తాను కూడా ఉద్యోగానికి వెళుతున్నాను అని చెప్పాడు. సాయంత్రం స్నేహితుడు ఇంటికి వచ్చి చూడగా సీలింగ్ ఫ్యాన్ కు ఉరేసుకుని కనిపించాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పాతకోట తండాలో పశుసంతానోత్పత్తి శిబిరం



**తలకొండపల్లి ఫిబ్రవరి04 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని పాతకోటతండాలో పశుసంవర్ధక మరియు జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ అధ్వర్యంలో మండల పశువైద్య అధికారి డాక్టర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఉచితంగా గర్భకోశ వ్యాధులు గల పశువులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసారు. అలాగే గ్రామంలో ఎదకు వచ్చిన పశువులకు కృత్రిమ గర్భధారణ మరియు దూడలకి నట్టల నివారణ మందులు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధర్మ నాయక్,ఉప సర్పంచ్ మరియు పాడి రైతులు,గోపాలమిత్ర సూపర్వైజర్ బండ వెంకటేష్,సాజిద్,రాములు రామకృష్ణ,వినోద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సిబ్బందిలతోనే గ్రామాలు సస్యశ్యామలం



**తలకొండపల్లి ఫిబ్రవరి04 (ప్రజాజ్యోతి):** గ్రామాలు సస్యశ్యామలంగా ఉండాలంటే గ్రామపంచాయతీ సిబ్బంది కృషే దానికి కారణమని దేవుని పడకల్ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్ అన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామంలో మంగళవారం గ్రామసభ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో గ్రామాల్లోని పలు సమస్యలపై ఆరా తీశారు. వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు. అందులో భాగంగా గ్రామపంచాయతి సిబ్బందిని గౌరవించుకుంటూ వారికి కానుకగా దుస్తులు పంపిణీ చేశారు. అలాగే గ్రామపంచాయతీ కార్యాలయానికి సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్ తమ సొంత వ్యయంతో రూ. 24వేల రూపాయల విలువ గల ఫర్నీచర్‌ను గ్రామ పంచాయతీ కార్యాలయానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంబటి వెంకటేష్,రావిచెడ్ అంజయ్య గౌడ్,వార్డు సభ్యులు రావిచెడ్ స్వామి గౌడ్,కడమోని రాము,అంబటి లక్ష్మయ్య,కానుగుల మాధవిమల్లేష్,రాజమోని జ్యోతి లక్ష్మయ్య,మద్దూరి మాధవి మహేష్,రాజమోని మంజుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 04 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల సురభి కాలనీలోని అభయాంజనేయ స్వామి, శివాలయం, భ్రమరాంబిక స్వామి ఆలయం 7వ వార్షికోత్స మహోత్సవంలో ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదములను స్వీకరించారు. కమిటీ సభ్యులు కార్పొరే టర్ ని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదా న వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. స్వామి వారి దయతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వెదజిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురం విష్ణువర్ధన్ రెడ్డి, కోయ్యడ లక్ష్మణ్ యాదవ్,సురభి సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకట రెడ్డి,వార్డు మెంబర్ శ్రీకళ, సందయ్య నగర్ అధ్యక్షులు బస్వారాజ్, అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ ప్రెసిడెంట్ విజయానంద్,సెక్రటరీ కోదండరాం, ట్రెజరర్ దుర్గాప్రసాద్, జాయింట్ సెక్రటరీ వేణుమాధవ్,మెంబర్స్ ధనుంజయ,చంద్ర శేఖర్, జయకృష్ణ,భాను,జితేంద్ర,నర్సింహా రెడ్డి, మహిళలు సుధామాలిని, కుమారి,కళ్యాణి, సరిత,లక్ష్మి,స్వాతి,లక్ష్మి, ఉషా,తిరుపతమ్మ, సంగీత కాలనీవాసులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శిల్పా లేఅవుట్ లో వీధి దీపాల సమస్యలకు పరిష్కారం... గాదె శివ



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి) :** కుకట్‌పల్లి నియోజకవర్గం, కెపిహెచ్బి డివిజన్ పరిధిలోని శిల్పా లేఅవుట్, శ్రీలాపా పార్క్ ప్రైడ్, ఎస్ఎంఆర్, విశ్వాంబర కమ్యూనిటీలలో బుధవారం వీధి దీపాల ఏర్పాటు పనులు విజయవంతంగా చేపట్టారు. అదేవిధంగా, కొన్ని ప్రాంతాల్లో పాడైన స్ట్రీట్ లైట్లకు మరమ్మతులు కూడా పూర్తి చేశారు. వాహనం, ఎలక్ట్రికల్ సిబ్బంది అందుబాటువీధి దీపాల పనులకు సంబంధించిన వాహనం, ఎలక్ట్రికల్ రిపేర్ సిబ్బంది నేడు కాకుండా మరొక రోజు నుంచి అందుబాటులోకి వస్తారని తెలియజేస్తున్నాము. కమ్యూనిటీ పెద్దల సహకారంతో పనులు ఈ కార్యక్రమాలు అన్నీ సంబంధిత గేటెడ్ కమ్యూనిటీ పెద్దలతో సమన్వయం చేసుకుంటూ నిర్వహించడం జరిగింది. ఇదే విధంగా, ఇటీవలే కెపిహెచ్‌బీ సిక్స్త్ ఫేజ్ కాలనీలో కూడా వీధి దీపాలను వెలిగించారు. ప్రజల మధ్యే ఉండి నిరంతర సేవలుగత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో వీధి దీపాల సమస్యలు ఉన్నప్పటికీ, ప్రజల మధ్యే ఉండి, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నాము. ప్రజలకు మౌలిక సదుపాయాలు అందేలా మా ప్రయత్నాలు కొనసాగుతాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమానికి సహకరించిన కాలనీ పెద్దలకు, స్థానిక ప్రజలకు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు, శివ యువగళం టీమ్ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ సేవా కార్యక్రమాలకు నిరంతరం ప్రోత్సాహం అందిస్తున్న టీపీసీసీ ఉపాధ్యక్షులు, ఇంచార్జ్ బండి రమేష్ కు, కోఆర్డినేటర్ లక్ష్మణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# శివ శంకర్ కాలనీలో రూ.40 లక్షలతో కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**- కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అభివృద్ధికి శ్రీకారం**



**బాలానగర్, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం మూసా పేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శివ శంకర్ కాలనీలో ప్రజల దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూ. 40 లక్షల జీహెచ్ఎంసీ నిధులతో కమ్యూనిటీ భవనం నిర్మాణ పనులకు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో, ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, జీహెచ్ఎంసీ ఏఈ వరుణ్ దేవ్ తో పాటు స్థానిక ప్రజల సమక్షంలో ప్రారంభించారు. ఈ కమ్యూనిటీ భవనం నిర్మాణం పూర్తయిన అనంతరం శివ శంకర్ కాలనీ ప్రజలకు సామాజిక సమావేశాల నిర్వహణకు, మహిళా సంఘాల కార్యక్రమాలకు యువత, మహిళల, వృద్ధుల అవసరాలకు అనువైన వేదికగా ప్రజా సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు ఎంతో ఉపయోగకరంగా మారనుందని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ "ఫతేనగర్ డివిజన్‌లో ప్రతి కాలనీకి అవసరమైన మౌలిక వసతులను కల్పించడమే లక్ష్యం అని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో అభివృద్ధి పనులను వేగంగా ముందుకు తీసుకెళ్తున్నాం" అని స్పష్టం చేశారు. ఈ అభివృద్ధి పనులకు పూర్తి సహకారం అందించిన ఎమ్మెల్యే కు, కార్పొరేటర్ కు స్థానిక నాయకులు, కాలనీ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. "ఫతేనగర్ డివిజన్ అభివృద్ధే మా ధ్యేయం -- ప్రజలే మా ప్రాధాన్యం" అనే నినాదంతో చేపడుతున్న ఈ కార్యక్రమాలు ప్రజల్లో విశేష స్పందన పొందుతున్నాయి. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు విజయ్ రజక, బాలకృష్ణ, బసవరాజు, శ్రీను, రఫీ, సాయి నాథ్ గౌడ్, బాలరాజు, కృష్ణకుమారి, ఉమావతి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చూసి ఓటు వేయండి

**- కెసిఆర్ ఆనవాళ్లు చేరపడం ఎవరి తరం కాదు**
**- మున్సిపల్ లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి**
**- మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**
**- 1, 2 వార్డులలో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం విస్తృత ప్రచారం**





**చేవెళ్ల ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి):** గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి అమలు చేసిన సంక్షేమ పథకాలను చూసి ప్రజలు ఓటు వేయాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల వేడి రోజురోజుకు పెరుగుతుంది. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పట్ల సబితా ఇంద్రారెడ్డి ఒకటి రెండవ వార్డులలో ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తాననడం గాలి మాటలే అని అన్నారు. గ్రామాల్లోకి వెళ్లి చూస్తే కేసీఆర్ ఆనవాళ్లు ప్రజల గుండెల్లో ఇప్పటికీ నిలిచి ఉన్నాయన్నారు. బిఆర్ఎస్ హయాంలో అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు మర్చిపోలేరని ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు పింఛన్లు రైతులకు పెట్టుబడి సాయం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో కెసిఆర్ కృషి అమోఘమని అన్నారు. తెలంగాణలో కెసిఆర్ చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. అభివృద్ధి సంక్షేమమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం చెందిందని పెంచిన పింఛన్లు, తులం బంగారం, విద్యార్థులకు స్కూటీలు, మహిళలకు 25వందలు ఇలా ఇచ్చిన హామీలను మరిచిపోయారని విమర్శించారు. ఊరెళ్ళ గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేయొద్దని ప్రజలు కోరిన కొందరి స్వార్థ ప్రయోజనాల కోసం కలిపి పన్నుల భారం మోపిన బాధ్యత కొందరు స్థానిక నాయకులదేనని ఆరోపించారు. పన్నుల భారం మోపిన నాయకులకు ఓటు వేస్తారా అభివృద్ధిని ఆకాంక్షించే బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తారని ప్రజలను ప్రశ్నించారు. అభివృద్ధి సంక్షేమానికి కట్టుబడి ఉన్న బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఒకటోవ వార్డు అభ్యర్థి దూత మల్లేష్, రెండవ వార్డ్ అభ్యర్థి డప్పు సువర్ణ చందు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, దేశమోల్ల ఆంజనేయులు, కనీస వేతనాల మాజీ చైర్మన్ నారాయణ, మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, విజయ్ భాస్కర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, ఊరడి నర్సింలు, గోనె కరుణాకర్ రెడ్డి, ఉరడి రాంప్రసాద్, శేఖర్, రామా గౌడ్, మిట్ట వెంకట రంగారెడ్డి, గడ్డమీద శేఖర్, వెంకటేష్, రమేష్, మతీన్, జాహేద్, ఆసిఫ్, పృధ్వీరాజ్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సేవ చేసే భాగ్యం కల్పించండి

## - అభివృద్ధి చేసే కాంగ్రెస్ పార్టీకే ఓటు వేయండి
## - కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మద్దెల శ్రీనివాస్

**చేవెళ్ల, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి):** ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని అభివృద్ధి చేసే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ 14 వ వార్డు అభ్యర్థి మద్దెల శ్రీనివాస్ కోరారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మద్దెల శ్రీనివాస్ ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగిస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుస్తూ తమకు ఒక్క అవకాశం ఇవ్వాలని, వార్డుకు సమగ్ర అభివృద్ధి తీసుకొస్తానని హామీ ఇస్తున్నారు. ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని పరిష్కరించడం తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు సేవ చేయడానికి పోటీ చేస్తున్నానని తెలిపారు. వార్డు అభివృద్ధి కోసం మీ బిడ్డగా పోటీ చేస్తున్నాన్ని ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజలంతా సంక్షేమ పథకాలతో సంతోషంగా ఉన్నారన్నారు. మున్సిపల్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ప్రజలు అభివృద్ధి చేసే పార్టీకే పట్టం కట్టాలన్నారు. వార్డులో కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తానన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, మహిళా అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 14వ వార్డు ఓటర్లు అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. పార్టీ



నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రచారంలో పాల్గొని మద్దెల శ్రీనివాస్‌కు మద్దతు తెలిపారు.

## ఎర్రనర్సిరెడ్డికి నివాళులు అర్పించిన నాయకులు



**తలకొండపల్లి ఫిబ్రవరి04 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామ మాజీ ఉప సర్పంచ్ ఎర్ర నరోత్తం రెడ్డి యొక్క తండ్రి ఎర్ర నర్సిరెడ్డి ఇటివల పరమపదించారు. ఈ విషయంలో మంగళవారం వారి దశదిన కర్మను చీపునుంతల గ్రామంలో వారి కుటుంబ సభ్యులు ఎర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కజైపాల్ యాదవ్,ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డిలు హాజరై నాయకులతో కలిసి నర్సిరెడ్డి చిత్రపటానికి పూలమొక్కలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి,తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ,మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్,తలకొండపల్లి మాజీ సర్పంచ్ లలిత జోతయ్య,బిఆర్ఎస్ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి,చీపునుంతల ఉప సర్పంచ్ గుమ్మడి రాజు,నాయకులు ఎర్ర సుధాకర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,గోపాల్ నాయక్,శ్రీశైలం యాదవ్,దుగ్గపురం యాదయ్య,లక్ష్మణ్ నాయక్,పాండు నాయక్,వెంకటయ్య,చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

# పలు సమస్యలపై జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే ను కలిసిన ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 04 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే ఐఏఎస్ ని శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో మర్యాదపూర్వకంగా కలిసి సమీక్షా సమావేశం జరిపిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జోనల్ కమిషనర్ గారి తో చర్చించడం జరిగింది, పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని,అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని,అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని,పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని,అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని,ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని,రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని పిఏసి చైర్మన్ గాంధీ జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే ఐఏఎస్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది. అదేవిధంగా చెరువుల సుందరికరణ, చెరువులలో పేరుకుపోయిన గుర్రపు డెక్క తొలగింపు,పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజి పడకూడదు అని, అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. దీని పై జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే సానుకూలంగా స్పందించడం జరిగినది.

# నిత్యం అందుబాటులో ఉంటా.. ఆశీర్వదించండి

## - బీజేపీ అభ్యర్థి అత్తెలి మనీషా అనంత్ రెడ్డి
## - 12వ వార్డులో ఇంటింటా ప్రచారం



**చేవెళ్ల, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి):** ప్రజలకు అందుబాటులో ఉంటా ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తానని బీజేపీ అభ్యర్థి అత్తెలి మనీషా అనంత్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో చేవెళ్ల మున్సిపాలిటీలో ప్రచారం ఊపందుకుంది. 12 వ వార్డు బీజేపీ అభ్యర్థి అత్తెలి మనీషా అనంత్ రెడ్డి బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులను ఆప్యాయంగా పలకరిస్తూ తమకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే దిశగా పనిచేస్తానని తెలిపారు. ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తానని ఒక్క అవకాశం ఇవ్వాలని బీజేపీకి ఓటు వేసి ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# క్యాన్సర్ వ్యాధి అవగాహన కార్యక్రమము

## - తాడిపోయిన రామస్వామి

**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 04 (ప్రజాజ్యోతి):** మియాపూర్ డివిజన్ పరిధిలో గల ఆర్.బి.ఆర్ కాంప్లెక్స్ 4వ బ్లాకునందు మహిళలకు క్యాన్సర్ వ్యాధిపై వ్యాధి లక్షణాలు, రావడానికి గల కారణాలు, నివారణ చర్యలు మొదలగు విషయములపై అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిటిజన్ హాస్పిటల్ మరియు అమెరికన్ ఆంకాంలజీ ఇన్సిట్యూటుకు చెందిన రేడియేషన్ ఆంకాంలజిస్ట్ డాక్టర్ మల్లిక్ సింగరాజుగారు విచ్చేసి ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి ప్రసంగిస్తూ బుధవారం డబ్ల్యూ హెచ్ ఓ వారు, వరల్డ్ క్యాన్సర్ ఫెడరేషన్ వారు ప్రపంచ వ్యాప్తంగా క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కొరకు అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు అని అన్నారు. మన శరీరంలోని కణాలు నియంత్రణ లేకుండా పెరిగిపోవడమే క్యాన్సర్ వ్యాధి అని అన్నారు. ఇది నెమ్మదిగా మొదలై లక్షణాలు కనిపించే సమయానికి తీవ్రమవుతుంది. అందుకే అవగాహన చాలా అవసరం. ప్రపంచ వ్యాప్తంగా ఈ వ్యాధి బారిన పడి లక్షలాది మంది ప్రాణాలు కోల్పోవడంతో పాటు ఆర్థిక నష్టం కూడా జరుగుతూవుంది. ఈ వ్యాధి కేవలం ఒకరి జీవితానికే కాదు,ఒక కుటుంబానికే కాదు,మొత్తం సమాజాన్నే ప్రభావితం చేస్తున్న వ్యాధి. క్యాన్సర్ ను ముందస్తుగానే గుర్తిస్తే పూర్తిగా నయమయ్యే వ్యాధి. క్యాన్సరులో సుమారు 144 రకాలు ఉన్నాయి. తల వెంట్రుక దగ్గరనుండి కాలి గోరు వరకు ఏ భాగానికైనా ఈ వ్యాధి రావచ్చు. మగవారిలో ఓరల్ క్యాన్సర్,ఊపిరితిత్తులు, ప్రోస్టేట్, కొలొరెక్టివ్, కడుపు,లివర్ మొదలగు భాగాలలో ఈ వ్యాధి ఎక్కువగా వస్తుంది. అలాగే మహిళలు బ్రస్ట్ క్యాన్సర్(మొమొగ్రఫి), గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (పాప్సిమియర్), ఊపిరితిత్తులు, థైరాయిడ్,కొలొరెక్టివ్ క్యాన్సర్ వ్యాధుల బారిన ఎక్కువగా పడుతున్నారు అని అన్నారు. క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు ధైర్యం చెప్పి వారిలో ఆత్మస్థైర్యం నింపాలి. మొదటిదశలోనే వ్యాధి గుర్తింపబడి, చికిత్స చేయించుకొని ఆరోగ్యంగా



జీవిస్తున్నవారు వేలసంఖ్యలో ఉన్నారు. ఈ వ్యాధి బారిన పడినవారు భయపడకుండా పూర్తి అవగాహనతో ధైర్యంగా ఎదుర్కోవాలి. ముందస్తు జాగ్రత్తే ఉత్తమ రక్షణ అని అన్నారు. ఆరోగ్యమే మహా భాగ్యము కావున ప్రతి ఒక్కరూ అనారోగ్యం అనిపిస్తే అశ్రద్ధ చేయకుండా,వెంటనే వైద్యుని సంప్రదించి తగిన సూచనలు పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అని అన్నారు. ఈ సందర్భంగా అందరిచేత ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకుందాం క్యాన్సర్ వ్యాధిపై అవగాహన పెంచుకుందాం,పంచుకుందాం అని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అపార్ట్ మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు శ్రీనివాసరావు, మున్నాభాయ్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కస్తూరి,రఘునాధరావు, విష్ణు ప్రసాద్, శివరామ రెడ్డి మరియు హాస్పిటల్ ప్రతినిధులు శ్రీశైలం, జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ అభ్యర్థులను గెలిపించండి

## - సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య



**చేవెళ్ల ఫిబ్రవరి 04(ప్రజా జ్యోతి):** మున్సిపాలిటీ ఎన్నికల్లో 10వ వార్డు అభ్యర్థి ఎండి మక్బూల్, 17వ వార్డు అభ్యర్థి సార్ల వెంకటేష్‌లను కంకి కొడవలి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పిలుపునిచ్చారు. చేవెళ్లలో సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీపీఐ ఎప్పుడూ పేదల పార్టీగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడుతుందని తెలిపారు. భూ పోరాటాల ద్వారా అనేక మందికి ఇండ్ల స్థలాలు సాధించామని, ప్రస్తుతం 75వ సర్వే నంబరులో భూ పోరాటం కొనసాగుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు, నియోజకవర్గ ఇంచార్జ్ కె. రామస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. ప్రభు లింగం, ఇన్సాబ్, జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్, 17 వ వార్డు అభ్యర్థి సార్ల వెంకటేష్, ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, బీకేఎంయూ జిల్లా అధ్యక్షుడు జే. అంజయ్య, గీత పని వాళ్ల సంఘం మండల కార్యదర్శి కృష్ణగౌడ్, పాపయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఏర్పాటు చేసిన ఏ.ఎం ఎలక్ట్రికల్ మరియు హార్డ్వేర్ షాపును ప్రారంభించిన కంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 4(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని మహాదేవపురం డివిజన్ లో గల కైసర్ నగర్ ఎక్స్ రోడ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేయబడినఏ.ఎం ఎలక్ట్రికల్ మరియు హార్డ్వేర్ ర్ షాపును కూన శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించడం జరిగింది, ఈ సందర్భంగా వారు షాప్ నిర్వాహకుడు మహమ్మద్ నిసార్ కు శుభాకాంక్షలు తెలియజేశారు..అనంతరం షాపు నిర్వాహకులు శాలువాతో సన్మానించారు..ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు ఖాజా బాయ్,తోసిపు, షాకీర్, సిద్ది మౌలానా, జలీల్ మరియు స్థానికులు పాల్గొన్నారు.

# తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం,



హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్రీ ఎం. బి. కృష్ణ యాదవ్ గారు, టీజీఓ డైరీ--2026ను ఆవిష్కరించి బిహార్ ప్రభుత్వ లేబర్ రిసోర్సెస్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన డిప్యూటీ డైరెక్టర్ శ్రీ రాజీవ్ రమణ్ కుమార్ గారు మరియు అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ అంకిత్ రాజ్ గారితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లాలో ఐటీఐలు, అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్లు (ఏటీసీలు), ఉపాధి మార్పిడి కేంద్రాలు మరియు టామ్‌కామ్ ద్వారా ఉపాధి సృష్టి కోసం తీసుకున్న అభివృద్ధి, ఆవిష్కరణ కార్యక్రమాలను శ్రీ ఎం. బి. కృష్ణ యాదవ్ గారు వివరించారు. అదే విధంగా బిహార్ రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి కల్పన కోసం తీసుకున్న ముఖ్యమైన కార్యక్రమాలను బిహార్ అధికారులు వివరించారు. ఇరు రాష్ట్రాల మధ్య అనుభవాల పరస్పర మార్పిడి ద్వారా ఆధునిక నైపుణ్యాల అభివృద్ధి మరియు స్థిరమైన ఉపాధి అవకాశాలు మరింత బలోపేతం అవుతాయని సమావేశంలో అభిప్రాయం వ్యక్తమైంది.

# మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 4(ప్రజా జ్యోతి)** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అలియాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలిసి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు, అలియాబాద్ చైర్మన్ అభ్యర్థి శిరీష కృష్ణారెడ్డి భారీ మెజారిటీ గెలిపించి ముఖ్యమంత్రి కి కానుకగా ఇవ్వాలని తెలిపారు..అనంతరం శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ అలియబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ పూర్తి సహాయ సహకారం అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ తరపున నిలబడిన అభ్యర్థులను మంచి మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు..ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ ఇంచార్జ్ జంగయ్య యాదవ్, నక్కప్రభాకర్ గౌడ్ ఇతర ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..

# భువనేశ్వర్‌లోని సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్రెష్‌వాటర్ ఆక్వాకల్చర్‌ను సందర్శించిన తెలంగాణ మీడియా ప్రతినిధుల బృందం







**హైద్రాబాద్, ఫిబ్రవరి 04(ప్రజా జ్యోతి)** ఒడిశా పర్యటనలో ఉన్న పత్రికా సమాచార కార్యాలయం (పీఐబీ) నేతృత్వంలోని తెలంగాణ మీడియా ప్రతినిధుల బృందం మూడో రోజున భువనేశ్వర్‌లోని సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్రెష్‌వాటర్ ఆక్వాకల్చర్‌ను (సీఐఎఫ్ఏ) సందర్శించింది. మీడియా బృందానికి సీఐఎఫ్ఏ డైరెక్టర్ డాక్టర్ ప్రమోద్ కుమార్ సాహు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన సంస్థ లక్ష్యాలు, ప్రధాన పరిశోధనలు, దేశంలో మంచినీటి చేపల పెంపక రంగ అభివృద్ధిలో సంస్థ పోషిస్తున్న కీలక పాత్ర గురించి వివరించారు. ఈ చర్చా కార్యక్రమంలో భాగంగా సంస్థకు చెందిన శాస్త్రవేత్తలు వ్యాధి నిరోధక శక్తి కలిగిన చేపల పెంపకం, జన్యుపరమైన అభివృద్ధి కార్యక్రమాలు, సుస్థిర ఆక్వాకల్చర్ పద్ధతుల్లో వస్తున్న పురోగతి గురించి పలు విషయాలను పంచుకున్నారు. దీని తర్వాత క్షేత్రస్థాయి సందర్శన చేపట్టిన మీడియా ప్రతినిధులు.. చేపల పునరుత్పత్తి, పెంపకానికి సంబంధించిన పూర్తి ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. సంస్థలోని బయోఫ్లోక్ యూనిట్, అలంకార చేపల హ్యాచరీ సముదాయం, గాలిని పీల్చుకునే చేపల హ్యాచరీ సముదాయం వంటి పలు విభాగాలను సందర్శించింది. ఆధునిక హ్యాచరీ నిర్వహణ పద్ధతులు, తక్కువ నీటి వినియోగంతో కూడిన ఆక్వాకల్చర్ వ్యవస్థలు, ఉపాధి ఆధారిత సాంకేతికతలను శాస్త్రవేత్తలు వివరించారు. బయోఫ్లోక్ వ్యవస్థపై ప్రత్యేక దృష్టిసారించిన శాస్త్రవేత్తలు.. చేపల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, దాణా ఖర్చును తగ్గించడం, రైతులకు ఉత్పాదకతను పెంచడంలో ఇది ఎలా తోడ్పడుతుందో వివరించారు. భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐకార్) ఆధ్వర్యంలో సీఐఎఫ్ఏ పనిచేస్తోంది. సామర్థ్య పెంపు, క్షేత్రస్థాయి ప్రదర్శనలు, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ ద్వారా సుస్థిరమైన ఆక్వాకల్చర్‌ను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తోన్న ఈ సంస్థ.. రైతుల ఆదాయాన్ని పెంచడంతో పాటు దేశ ఆహార భద్రత విషయంలో విశేష కృషి చేస్తోంది. 'సీఐఎఫ్ఏ'కు చెందిన ఎఫ్‌జీబీ విభాగాధిపతి డాక్టర్ జే. కే. సుందరాయ్, ఏపీఈ విభాగాధిపతి డాక్టర్ పీ.సీ. దాస్ సమన్వయంతో ఈ సందర్శన విజయవంతమైంది. సీఐఎఫ్ఏ శాస్త్రవేత్తల కృషిని మీడియా ప్రతినిధులు అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు పరిశోధనా సంస్థలకూ, ప్రజలకు మధ్య ఉన్న అనుబంధాన్ని మరింత బలోపేతం చేయడంలో సహాయపడతాయని వారు పేర్కొన్నారు.

# కార్మికులకు మరణశాసనంగా 4 లేబర్ కోడ్స్ బిసిఐటియు

## - కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

## - సిఐటియు జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్.





**కుత్బుల్లాపూర్ ఫిబవరి 4(ప్రజా జ్యోతి)** బాచుపల్లి పారిశ్రామిక ప్రాంతంలో 12వ తేదీ జరగనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పారిశ్రామిక ప్రాంతా సిఐటియు ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ మరియు నిరసన కార్యక్రమాలు సమావేశాలు నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్ మాట్లాడుతూ బాచుపల్లి పారిశ్రామిక ప్రాంతంలో సమ్మె జయప్రదం కావాలని కోకోకోలా చౌరస్తా అరబిందో ఫార్మా లైన్ మరియు బాచుపల్లి బొల్లారం చౌరస్తా, పారిశ్రామిక ప్రాంత కూడళ్ళలో 12 ఫిబ్రవరి జరిగే దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని ప్రచార కార్యక్రమం మరియు నిరసన కార్యక్రమాలు సమావేశాలు నిర్వహించామన్నారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ అమలతో సంఘటిత మరియు అసంఘటిత కార్మికులు వారి కుటుంబాలు చితికి పోతాయి అన్నారు. కార్పొరేట్లు లాభాలు పోగేసుకునే విధంగా మార్గం సుగమం అవుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నేతృత్వంలోని కార్మిక చట్టాలను నియంతృత్వంగా దౌర్జన్యపూరితంగా కేంద్ర ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకుని కార్మికులకు నష్టం కలిగించే విధంగా పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చే విధంగా మార్చేసింది అన్నారు. లేబర్ కోడ్స్ అమలుతో కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు, సంఘటితమయ్యే హక్కు, నిరసనలు, సమ్మె చేసే హక్కుల మీద కేంద్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపిందన్నారు. కార్మికుల ఉద్యోగ భద్రత పట్ల యాజమాన్యాల యొక్క బాధ్యత లేకుండా తొలగిపోయాయన్నారు. కనీస వేతనాలు అమలు, పర్మినెంట్ ఉద్యోగాలు లేకుండా విచ్చలవిడిగా కాంట్రాక్ట్ కార్మికులను నియమించు కునే విధంగా చట్టం చేసినట్లు అయ్యిందన్నారు. పనిగంటలు 8 కి బదులుగా 10 నుంచి 12 పని చేయించుకునే అవకాశాన్ని యాజమాన్యాలకు కల్పించారన్నారు. పెట్టుబడిదారులు కార్పొరేట్ యజమానులు కార్మికుల శ్రమని ,దేశ సంపదను దోచుకునేందుకు, కొల్లగొట్టేందుకు, కార్మికులను బానిసత్వంలోకి నెట్టేందుకే ఈ లేబర్ కోడ్స్ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అన్నారు. కావున ఫిబ్రవరి 12 జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి లేబర్ కోడ్స్ రద్దు చేసే విధంగా అందరూ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం సిపిఐ నాయకులు రాంబాబు మరియు ఏఐసిటియు నాయకులు దానయ్య సిఐటియు గోవర్ధన్ రెడ్డి జోయల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మీ ఆశీర్వాదమే.. నా బలం

**- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండారి శైలజ ఆగిరెడ్డి**

**- ఆప్యాయ పలకరింపులతో 15వ వార్డులో శైలజ ఆగిరెడ్డి దూకుడు ప్రచారం**



**చేవెళ్ల ఫిబ్రవరి 04(ప్రజా జ్యోతి):** ప్రజల ఆశీర్వాదమే తన బలమని ప్రజలు ఆదరించి మరోసారి గెలిపిస్తే అభివృద్ధి చేస్తాననీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండారి శైలజ ఆగిరెడ్డి



అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 15 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండారి శైలజ ఆగిరెడ్డి ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతోంది. సాయంత్రం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆమెకు స్థానిక ప్రజలు ఆప్యాయ స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పడుతున్నారు. ప్రతి ఇంటి వద్ద ఆప్యాయంగా పలకరిస్తూ, పెద్దల ఆశీర్వాదాలు తీసుకుంటూ, యువతతో చేతులు కలుపుతూ ఆమె ప్రచారం భావోద్వేగంగా సాగింది. "మీ అందరి ప్రేమాభిమానాలే నాకు బలం... మీ సమస్యలే నా బాధ్యత" అంటూ మాట్లాడిన మాటలు ఓటర్లను ఆకట్టుకున్నాయి. వార్డు అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ధ్యేయమని ఆమె స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని వివరిస్తూ, మరోసారి ఆశీర్వదిస్తే 15 వ వార్డును మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. "మీకే మా మద్దతు... మీతోనే మా ప్రయాణం" అంటూ ప్రజలు వ్యక్తం చేస్తున్న ఆదరణ ప్రచారానికి మరింత ఊపునిస్తోంది. మహిళలు, వృద్ధులు, యువత పెద్ద ఎత్తున ముందుకు వచ్చి శైలజ ఆగి రెడ్డికి మద్దతు తెలుపుతున్నారు. ప్రచార కార్యక్రమంలో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

# బడ్జెట్ పాఠశాలలను కార్పొరేట్ ఫీజులతో పోల్చవద్దు

**- ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎన్. రెడ్డి**

**బోయినపల్లి, ఫిబ్రవరి 4. (ప్రజా జ్యోతి):** బడ్జెట్ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలల ఫీజులతో పోల్చి చూడవద్దని తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రస్మా) రాష్ట్ర అధ్యక్షులు ఎస్. ఎన్. రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ట్రస్మా మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కార్యవర్గ సమావేశం ఓల్డ్ బోయినపల్లిలోని గ్రీన్‌వుడ్ పాఠశాలలో నిర్వహించగా, ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీజు రెగ్యులేషన్ కమిటీ ఏర్పాటు చేయడంలో ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే కార్పొరేట్ పాఠశాలల ఫీజులను ప్రామాణికంగా తీసుకోవడం బాధాకరమన్నారు. సామాన్య ప్రజల పిల్లలలో అధిక శాతం బడ్జెట్ పాఠశాలల్లోనే విద్యాభ్యాసం చేస్తున్నారని, ఈ వాస్తవాన్ని ప్రభుత్వం గుర్తించాలని సూచించారు. బడ్జెట్ పాఠశాలల్లో ఫీజులు అధికంగా ఉండవని, అయినప్పటికీ ప్రొఫెషనల్ టాక్స్, ట్రేడ్ టాక్స్ పేరుతో పాఠశాల యాజమాన్యాలను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. అలాగే సమాచార హక్కు చట్టం, విద్యార్థి సంఘాలు, ఇతర సంఘాల పేరుతో పాఠశాల నిర్వాహకులను వేధిస్తున్న వారి నుంచి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని



స్పష్టం చేశారు. ట్రస్మా సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమ బాట పట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను, విద్యా సంస్థలకు సంబంధించిన పూర్తిస్థాయి జీవోలతో రూపొందించిన డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బిర్రు ఆంజనేయులు, కోశాధికారి గిరిబాబు, బాలానగర్ మండల అధ్యక్షులు రమేష్ రెడ్డితో పాటు జిల్లా పరిధిలోని వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

# యెన్కెపల్లి కాంగ్రెస్ పార్టీ 11వ కౌన్సిలర్ అభ్యర్థిగా యెంగని మల్లేష్

**- విద్య వైద్యం ముఖ్య ప్రాధాన్యత ఇస్తా అని మల్లేష్ తెలిపారు**





**మొయినాబాద్ ఫిబ్రవరి 04 ( ప్రజా జ్యోతి )** మొయినాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో యెన్కెపల్లి నుంచి కాంగ్రెస్ పార్టీ 11వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా యెంగని మల్లేష్ ఎన్నికల బరిలోకి దిగారు. ఈ సందర్భంగా వార్డులో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు వంటి సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తామని యెంగని మల్లేష్ హామీ ఇచ్చారు. ముఖ్యంగా పేదలు, నిరుపేదల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. వార్డులో విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తానని మల్లేష్ స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. ప్రజల ఆశీస్సులతో ఒక అవకాశం ఇస్తే, 11వ వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం తన లక్ష్యమని యెంగని మల్లేష్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విధానాలను ప్రజల ముంగిట నిలబెట్టి గెలుపు సాధిస్తామనే ధీమా వ్యక్తం,

# ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** జి జి హెచ్ మహేశ్వరం, వనస్థలిపురంలో ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన క్యాన్సర్ అవగాహన సదస్సు కు ముఖ్య అతిథి రంగారెడ్డి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, జిల్లా జడ్జి శ్రీమతి జి. అనూష ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. కృష్ణ మరియు ఆర్ఎంఓ డా. దామోదర్ పర్యవేక్షణలో ఈ సదస్సు జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ . ఆరోగ్యకరమైన ఆహారం మంచి ఫుడ్ మరియు క్రమబద్ధమైన జీవనశైలి "లైఫ్ స్టైల్" పాటించడం ద్వారా క్యాన్సర్‌ను నివారించవచ్చని సూచించారు. క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తిస్తే నయం చేయడం సులభమని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధిపతులు హెచ్ ఓ డి అనిత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## క్యాటరింగ్ కార్మికునికి న్యాయం చేసిన-బిఆర్‌టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 4(ప్రజా జ్యోతి)** నియోజకవర్గంలోని రోడమేస్త్రి నగర్ గాజులరామారం నివాసి విట్టల్ అనే కార్మికుడు క్యాటరింగ్ ఓనర్ దేవేందర్ దగ్గర గత కొన్ని నెలలుగా పని చేస్తున్నా విట్టల్ కి.. రావలసిన 30000/– వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా, విట్టల్ పట్ల క్యాటరింగ్ ఓనర్ దేవేందర్ నిర్లక్ష్యం వహిస్తూ విట్టల్ కి ఇవ్వాల్సిన 30000/– వేల రూపాయలు ఇవ్వకుండా ఏదో ఒకటి చెప్పి పంపించేవాడు క్యాటరింగ్ లో పనిచేస్తున్న విట్టల్ కి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని రెస్టారెంట్లలో పనిచేసే క్యాటరింగ్ మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కార్యాలయం వద్దకు వెళ్లి విట్టల్ కి జరిగిన అన్యాయం గురించి వివరించారు, వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన క్యాటరింగ్ ఓనర్, దేవేందర్ దగ్గరికి వెళ్లి క్యాటరింగ్ లో పనిచేసిన విట్టల్ కి మొత్తం 30000/– వేల రూపాయలు రావాల్సి ఉండగా వెంటనే మాట్లాడి, విట్టల్ కి ఇప్పించడం జరిగింది... విట్టల్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ పాల్గొన్నారు..

## హిమాయత్ నగర్ 10 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి పల్లగొల్ల విజయలక్ష్మి అశోక్ యాదవ్

**- పిలిస్తే పలికే నాయకుడు హృదయంలో ప్రజల హృదయాల్లో నిలిచే నిజమైన సేవకుడు పల్లగొల్ల అశోక్ యాదవ్**

**- ఒకసారి అవకాశం కలిపించండి**





**మొయినాబాద్ ఫిబ్రవరి 4 ( ప్రజా జ్యోతి)** మున్సిపల్ ఎన్నికల్లో హిమాయత్‌నగర్ 10వ వార్డ్ నుంచి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పల్లగొల్ల విజయలక్ష్మి అశోక్ యాదవ్ ప్రజల ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా వార్డులో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు.

పిలిస్తే పలికే నాయకుడిగా, ప్రజల హృదయాల్లో నిలిచే నిజమైన సేవకుడిగా పల్లగొల్ల అశోక్ యాదవ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని స్థానికులు పేర్కొన్నారు. గతంలో ప్రజా సమస్యలపై స్పందిస్తూ, రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం వంటి అంశాలపై ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు.

కౌన్సిలర్‌గా ఒకసారి అవకాశం కల్పిస్తే, 10వ వార్డును అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు అంకితభావంతో పనిచేస్తామని అభ్యర్థి విజయలక్ష్మి అశోక్ యాదవ్ భరోసా ఇచ్చారు. ప్రతి ఇంటికి తాగునీరు, మెరుగైన రహదారులు, వీధిదీపాల ఏర్పాటు, పేదలకు సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.

ప్రజల ఆశీస్సులతో విజయం సాధించి, వార్డును ఆదర్శంగా నిలపడం తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## దేవరంపల్లి ఆలయానికి మాలతి కృష్ణారెడ్డి లక్ష విరాళం



**చేవెళ్ల ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలంలోని దేవరంపల్లి గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీ అనంత పద్మనాభ స్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా మాజీ జడ్పీటీసీ సభ్యులు మాలతి కృష్ణారెడ్డి ఆలయానికి రూ. 1 లక్షల విరాళం అందజేశారు. ఈ మేరకు చెక్కును గ్రామ పెద్దలకు అందించి ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తానని తెలిపారు. గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ వినియోగదారులకు తీపి కబురు

**తలకొండపల్లి ఫిబ్రవరి04 (ప్రజాజ్యోతి):** దేశవ్యాప్తంగా విద్యుత్ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం విప్లవాత్మక ఊరటనిచ్చింది.'విద్యుత్ సవరణ నిబంధనలు-2024' ప్రకారం..ఇకపై ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుంటే మెట్రో నగరాల్లో 3రోజులు,మున్సిపాలిటీల్లో 7 రోజులు,పల్లెల్లో 15 రోజుల్లోగా కొత్త కనెక్షన్ ఇవ్వడం తప్పనిసరి.కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా పారదర్శకతను పెంచారు.జాప్యం జరిగితే ఆటోమేటిక్ గా ఉన్నతాధికారులకు సమాచారం వెళ్లేలా వ్యవస్థను రూపొందించారు.రేపటి నుంచే ఈ నిబంధనలు అమలు కానున్నాయి.

# 12వ వార్డు అభివృద్దే లక్ష్యం

### -కాంగ్రెస్ అభ్యర్థి జూకన్న గారి స్వాతి శ్రీకాంత్ రెడ్డి





**చేవెళ్ల ఫిబ్రవరి 04(ప్రజా జ్యోతి):** వార్డు అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని ప్రజలు దీవించి గెలిపించాలని కాంగ్రెస్ అభ్యర్థి జూకన్న గారి స్వాతి శ్రీకాంత్ రెడ్డి కోరారు. బుధవారం వార్డులో ప్రజలను నేరుగా కలుస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడుతూ... నిస్వార్ధంగా సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తానని ప్రజలంతా చేతి గుర్తుకే ఓటు వేసి గెలిపించాలన్నారు. వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఒక్క అవకాశం ఇవ్వాలని.. సేవ చేసే అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. వార్డు ప్రజలందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను అన్నారు. 12వ వార్డు ప్రజలంతా ఆశీర్వదించి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.

## క్యాన్సర్ పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరం ప్రిన్సిపల్ సంగి రమేశ్

### డిగ్రీ కళాశాల మహేశ్వరం కళాశాల ప్రిన్సిపల్ సంగి రమేశ్




**మహేశ్వరం, ఫిబ్రవరి 04,(ప్రజా జ్యోతి)** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరం లో డిగ్రీ కళాశాల మహేశ్వరం కళాశాల ప్రిన్సిపల్ సంగి రమేశ్ ఆదేశాల మేరకు కళాశాల హెల్త్ అండ్ న్యూట్రిషన్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హెల్త్ అండ్ న్యూట్రిషన్ క్లబ్ కన్వీనర్ శ్రీదేవి మాట్లాడుతూ క్యాన్సర్ పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పొగాకు,పొగాకు ఉత్పత్తులు, హానికర రసాయనాలతో కూడిన ఆహార పదార్థాలు, క్యాన్సర్ కారక ఉత్పత్తులపై అందరికీ అవగాహన కల్పిస్తే వివిధ రకాల క్యాన్సర్ల భారీన పడకుండా ఎంతో మందిని కాపాడవచ్చునన్నారు. ప్రభుత్వం కూడా క్యాన్సర్ కారక ఉత్పత్తులను ఖచ్చితంగా నిషేధించాలన్నారు. వృక్షశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ శ్రీహరి రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్యాన్సర్ సంరక్షణకు పాటుపడాలని, అందరూ క్యాన్సర్ వ్యాదికి గురైన బాధితుల పట్ల ప్రేమానురాగాలతో ఉండాలని చెప్పారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు చార్ట్స్, ఉపన్యాసాలు ఇవ్వడానికి ముందుకు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# చేవెళ్ల అభివృద్ధే ధ్యేయం

### -మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి దేవర సమత వెంకట్‌రెడ్డి

### -11 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మధుసూదన్ రెడ్డిని గెలిపించాలని పిలుపు

**చేవెళ్ల, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధే తన లక్ష్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి దేవర సమత వెంకట్‌రెడ్డి తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 11వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పైండ్ల మధుసూదన్ రెడ్డి గెలుపు కోసం బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. మౌలిక వసతుల కల్పన, పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారు. చేవెళ్ల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. అందుబాటులో ఉండే అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే వార్డుకు ప్రభుత్వం నుంచి అత్యధిక



నిధులను మంజూరు చేయించుకొని అభివృద్ధి చేస్తామన్నారు. అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా చొరవ తీసుకుంటామన్నారు. కాంగ్రెస్ పార్టీ తోనే మున్సిపాలిటీల అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజలారా ఆలోచించి అభివృద్ధి చేసే కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలన్నారు. ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పాల్గొన్నారు

# చిన్నారుల భవిష్యత్తుకు సైబరాబాద్ పోలీసుల భరోసా

### -పదే పదే భిక్షాటనకు ప్రేరేపించిన తల్లిదండ్రుల రిమాండ్



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 04 (ప్రజాజ్యోతి):** చిన్నారుల చిరునవ్వుల వెనుక దాగున్న విషాదాన్ని దూరం చేసి, వారికి ఉజ్వల భవిష్యత్తును అందించడమే లక్ష్యంగా సైబరాబాద్ పోలీసులు ముందడుగు వేశారు. మహాత్మా గాంధీ వంటి మహనీయుల వేషధారణను భిక్షాటనకు ముసుగుగా వాడుకుంటూ, పసిపిల్లల ప్రాణాలను ప్రమాదంలో పడేస్తున్న తీరుపై సైబరాబాద్ పోలీసులు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నారు. ఇటీవల ఐదుగురు (5)మైనర్ బాలలు సైబర్ టవర్ జంక్షన్ వద్ద ఇదే రీతిలో భిక్షాటన చేయిస్తుండగా సైబరాబాద్ పోలీసులు వారిని క్షేమంగా రక్షించారు. పిల్లల ప్రాణాలను పణంగా పెట్టి వారిని పదే పదే భిక్షాటనకు ప్రేరేపించిన తల్లిదండ్రులపై మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, వారిని జైలుకు పంపారు.రక్షించిన పిల్లలకు బాలల సంరక్షణ సంస్థల సహకారంతో పునరావాసం కల్పించి,వారికి కొత్త జీవితాన్ని అందించామని సైబరాబాద్ విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కరణం తెలిపారు.ట్రాఫిక్ సిగ్నల్స్,రద్దీగా ఉండే రోడ్డు జంక్షన్ల వద్ద చిన్నారులకు మహాత్మా గాంధీ వేషం వేసి, ఒళ్లంతా రంగులు పూసి వారిని భిక్షాటన చేయిస్తున్నా ఘటనలు పోలీసుల దృష్టికి వచ్చాయన్నారు.కేవలం డబ్బు సంపాదన కోసం కన్నవారే తమ పిల్లల హక్కులను కాలరాస్తూ, వాహనాల మధ్య వారిని ప్రమాదంలోకి నెట్టడంపై ఆవేదన వ్యక్తం చేశారు.చిన్నారులతో భిక్షాటనకు చేయించచడం చట్టరీత్యా నేరం.అది తల్లిదండ్రులైనా,సంరక్షకులైనా సరే.. చట్టం నుండి తప్పించుకోలేరని డీసీపీ స్పష్టం చేశారు.రంగుల వల్ల కలిగే శారీరక ఇబ్బందులు,రద్దీ ప్రాంతాల్లో ఉండే ప్రాణాపాయం పిల్లల మానసిక వికాసాన్ని దెబ్బతీస్తాయని ఆమె పేర్కొన్నారు.పిల్లలు బడిలో ఉండాలి.. భిక్షాటనలో కాదు అనే నినాదంతో పోలీసులు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నారు.ఇలాంటి ఘటనలు మీ కంటపడితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు గానీ లేదా చైల్డ్ లైన్ నెంబర్ 1098 కు గానీ సమాచారం అందించాలని సైబరాబాద్ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# యెన్కెపల్లి 11 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా మధ్యపాగు మహేష్

### -స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న మీ ముందుకు వస్తున్న

### - గౌను గుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరారు

### -యువతకు ఒకసారి అవకాశం కనిపించండి

**మొయినాబాద్, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి):** యెన్కెపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా మధ్యపాగు మహేష్ స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దిగారు. ఈ సందర్భంగా ఆయన వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను ప్రత్యక్షంగా కలిసి తమ అభిప్రాయాలను తెలుసుకున్నారు.స్వతంత్ర అభ్యర్థిగా ప్రజల ఆశీర్వాదాలతో మీ ముందుకు వస్తున్నానని, గౌను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. రాజకీయాలకు అతీతంగా, కేవలం అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలనే ఉద్దేశంతో స్వతంత్రంగా పోటీ చేస్తున్నట్లు మహేష్ తెలిపారు.వార్డులో నెలకొన్న తాగునీటి సమస్య, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం, వీధి దీపాల వంటి మౌలిక సమస్యలను పరిష్కరించడమే తన ప్రధాన అజెండా అని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా యువత సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పన కోసం కృషి చేస్తానని చెప్పారు."యువతకు ఒకసారి అవకాశం ఇవ్వండి" అంటూ ప్రజలను అభ్యర్థించిన మహేష్, నిజాయితీగా పనిచేసే అవకాశం ఇస్తే 11వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని భరోసా ఇచ్చారు. ప్రజల మద్దతుతో విజయం సాధించి, ప్రతి సమస్యపై వెంటనే స్పందించే కౌన్సిలర్‌గా నిలుస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు,



# ప్రజా జ్యోతి వార్తకు స్పందించిన అధికారులు

**- నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్న జిహెచ్ఎంసి అధికారులు**

**- నామ మాత్రపు తనిఖీలు చేసిన తుక్కుగూడ జిహెచ్ఎంసి అధికారులు**



**మహేశ్వరం ఫిబ్రవరి 04,(ప్రజా జ్యోతి)** అక్రమ నిర్మాణాలకు అడ్డాగా తుక్కుగూడ జిహెచ్ఎంసి అని ప్రజా జ్యోతి పత్రికలో వార్త రావడంతో ప్రజా జ్యోతి వార్తకు స్పందించిన అధికారులు అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారికి నోటీసులు ఇవ్వడం జరిగిందని తుక్కుగూడ డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు, టిపిఓ రఘునాథ తెలిపారు. ప్రజా జ్యోతి పత్రికలో వచ్చిన అక్రమ నిర్మాణాల కథనంపై స్పందించిన జిహెచ్ఎంసి అధికారులు అక్రమ నిర్మాణాల జమాన్యానికి నోటీసులు జారీ చేశామని తెలిపారు. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు తెలిపారు. పత్రికలలో వచ్చిన కథనాలపై స్పందించిన జిహెచ్ఎంసి అధికారులు కఠిన చర్యలు తీసుకోకుండా నామమాత్రపు నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్నారు. జిహెచ్ఎంసి అధికారులు అక్రమ నిర్మాణాలపై సీరియస్ గా చర్యలు తీసుకోకపోవడంపై స్థానిక ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తుక్కుగూడలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని వెంటనే అధికారులు వెంటనే అధికారులు స్పందించి సీరియస్ పనిచేసే చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.


ప్రజాజ్యోతి
04 Feb 2026 - Page 1
అక్రమ నిర్మాణాలకు అడ్డాగా..
తుక్కుగూడ జిహెచ్ఎంసి




# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**- కరపత్రం విడుదల చేసిన**

**- ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్ర కుమార్**

**- సిఐటియు మండల కన్వీనర్ శ్రీనివాస్**



**మహేశ్వరం, ఫిబ్రవరి 04, (ప్రజా జ్యోతి)** రాష్ట్రప్రభుత్వం ఉచిత బస్సు తేవటం వల్ల ఆటో కార్మికులు నష్టపోతున్నారు కనుక డ్రైవర్లకు నెలకు 4500/రూ" ఇవ్వాలని ఫిబ్రవరి 12న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయ పబ్లిక్, ప్రైవేటు రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది. సిఐటియు మండల కన్వీనర్ శ్రీనివాస్ అధ్యక్షతన కరపత్రం విడుదల చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్ర కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక కార్పోరేటు అనుకూల విధానాలను ఉపసంహరించుకునేలా కార్మిక వర్గం ప్రతిఘటనకు పునుకోవాలి లేబర్ కోడ్స్ రద్దు అయ్యేవరకు ఐక్యంగా సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సమ్మెతో పాలకవర్గానికి సమాధానం చెప్పాలని కోరారు. జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి ఆటో, ట్రాలీ, టాటా ఏసీ, కారు ,బస్సు ,లారీ డ్రైవర్లు మెకానికులు, వీలు కేర్ ,వాహనాల సర్వీసింగ్ సెంటర్ పెట్రోల్ బంక్ కార్మికులు పెద్ద ఎత్తున ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు ,ఫ్రీ బస్సు వల్ల నష్టపోతున్న క్యాబ్, టాటా ఏసీ, ఆటో డ్రైవర్లకు నెలకు 4500/రూపాయలు చెల్లించాలని రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులు ఆటో నడిపిస్తూ ఫ్రీ బస్సు రావడంతో ప్యాసింజర్ ఎక్కకపోవడం కుటుంబాలు గడవక ఇబ్బందులు పడుతున్నారు. అయినా ఆర్ టి ఓ ట్రాఫిక్కు పోలీసులు వేధింపులకు గురి చేస్తున్నారు అన్నారు. రాబోయే కాలంలో ఆటో కార్మికులను ఏకం చేసి యూనియన్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పెంటయ్య, కందుకూరు మండల నాయకులు శేఖర్, ఆటో డ్రైవర్స్ యాదయ్య గౌడ్, ఉదయ్, జగన్, అంజయ్య, శ్రీశైలం, రవి,నరసింహ, రాజశేఖర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వజ్రేష్ యాదవ్ పై మండిపడ్డ బీఆర్ఎస్ నాయకులు

**- బీఆర్ఎస్ అభ్యర్థిని బకరా అనడంతో రేగిన చిచ్చు**

**మేడ్చల్, ఫిబ్రవరి 4(ప్రజాజ్యోతి):** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని రాజబొల్లారం 6వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దేశం రాణి నారాయణ గౌడ్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని భర్త కురాకుల రమేష్ను బకరాను చేయడానికి ఎన్నికల బరిలో దింపారని అన్నారు. దీంతో ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో పక్కనే బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థి భర్త కురాకుల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్,మాజీ సర్పంచ్ మండల లక్ష్మీనారాయణ నాయకులు రాజు,పవన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఇరువురు నాయకుల మధ్య మాటలు యుద్ధం కొనసాగింది. డీసీసీ అధ్యక్షుడి హోదాలో ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే రాజాబొల్లారం గ్రామంలో తిరగనీయబోమని వజ్రేష్ యాదవ్ ను హెచ్చరికలు జారీ చేశారు. కౌన్సిలర్ అభ్యర్థి భర్త దేశం నారాయణ గౌడ్ ఏముఖం పెట్టుకొని రాజబొల్లారం గ్రామంలో తిరుగుతున్నాడని ప్రశ్నించారు.




# ధైర్యంతోనే క్యాన్సర్ జయించవచ్చు

**- జన్యుపర మహమ్మారిని ముందే గుర్తించాలి**

**- కాలుష్యం ఆహార కల్తీ పదార్థాలతో జాగ్రత్త**

**- మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి**



**మహేశ్వరం, ఫిబ్రవరి 04, (ప్రజా జ్యోతి)** జీవనశైలిలో మార్పులు, ఆహార అలవాట్లు, ఇన్ఫెక్షన్లు, జన్యుపరమైన వ్యాధులతో క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి, మాజీ కెమిస్ట్రీ అధ్యాపకులు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా కె ఎల్ ఆర్ మాట్లాడారు.

భవిష్యత్ లో చిన్న, పెద్ద తేడా లేకుండా అత్యంత ప్రవరాదకరంగా క్యాన్సర్ మహమ్మారి విజృంభిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. క్యాన్సర్ లక్షణాలను ముందస్తుగా గుర్తిస్తే ట్రిట్ మెంట్ ద్వారా నయం చేయవచ్చన్నారు. క్యాన్సర్ బారిన పడ్డ ఎంతో మంది ప్రముఖులు సైతం ధైర్యంతో ఎదుర్కొని... ఇతర రోగులకు ఆదర్శంగా నిలిచారని లక్ష్మారెడ్డి గుర్తు చేశారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం పర్యావరణ కాలుష్యం, ఆహార, జీవన శైలిలో మార్పుల వల్ల 37శాతం క్యాన్సర్ సంభవిస్తుందని కిచ్చెన్నగారు తెలిపారు. 5 క్యాన్సర్లు అత్యంత ప్రమాదకరంగా మారాయని క్రమం తప్పకుండా పరీక్షలు, వ్యాయమం చేయాలని కె ఎల్ ఆర్ సూచించారు. పొగాకు ఉత్పత్తులు, మద్యపానం, ఆహార కల్తీకి దూరంగా ఉండాలని అన్నారు.

# యువతకు అవకాశం ఇవ్వండి

**- ప్రజా సేవే లక్ష్యం.. వార్డు అభివృద్ధి ధ్యేయం**

**- కాంగ్రెస్ అభ్యర్థి ముదవత్ కృష్ణనాయక్**



**చేవెళ్ల ఫిబ్రవరి 04(ప్రజా జ్యోతి):** యువతకు అవకాశం కల్పిస్తే ప్రజాసేవలో ముందుండి పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముదవత్ కృష్ణనాయక్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక ప్రజలను కలుస్తూ తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యం పెరగాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని తెలిపారు. ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేయడం తన ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. "ప్రజల ఆశీర్వాదం, మద్దతు ఉంటే నిజాయితీగా సేవ చేస్తాను... ప్రతి ఇంటి సమస్యను నా సమస్యగా భావిస్తాను" అంటూ ఓటర్లను ఆకట్టుకున్నారు. ప్రజలంతా తమకు మద్దతు ఇచ్చి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజలంతా అధికార పార్టీకి ఓటేసి అభివృద్ధికి బాటలు వెయ్యాలని కోరారు.

## కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి - డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్ ప్రతినిధి,ఫిబ్రవరి 04(ప్రజా జ్యోతి):** మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు ఎన్నెపల్లిలో బీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం నిర్వహించింది. ఈ ప్రచారంలో వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తహెరా బేగం ని భారీ మెజార్టీతో గెలిపిం చాలని వార్డు ప్రజలను కోరారు. బీఆర్ఎస్ పార్టీ పాలనలో చేపట్టిన అభివృ ద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో వికారాబాద్ పట్టణ తోపాటు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్లంపేటలో బీఆర్ఎస్‌కు గట్టి షాక్

## - మల్లారెడ్డి వైఫల్యాలపై ప్రజాగ్రహం
## - బీజేపీలోకి రణమల్ల నాగేందర్ రెడ్డి



**మేడ్చల్, ఫిబ్రవరి 4(ప్రజాజ్యోతి):**ఎల్లంపేట మున్సిపాలిటీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్ పార్టీకి ఊహించని రాజకీయ ఎదురుదెబ్బ తగిలింది. గత ఆరేళ్లుగా సోమారం గ్రామ బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడిగా, కీలక నేతగా కొనసాగిన రణమల్ల నాగేందర్ రెడ్డి బుధవారం బీజేపీలో చేరడం స్థానిక రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టించింది. ఆయనతో పాటు సుమారు 20 మంది ముఖ్య నాయకులు, కార్యకర్తలు కమలం పార్టీ తీర్థం పుచ్చుకోవడంతో ఎల్లంపేటలో బీఆర్ఎస్ శిబిరం ఖాళీ అవుతున్న దృశ్యం కనిపిస్తోంది. బీజేపీ రాష్ట్ర నాయకులు, మాజీ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి సమక్షంలో నాగేందర్ రెడ్డికి కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సోమవారం రోజంతా గ్రామంలో బీజేపీ జెండాలు, కార్యకర్తల హడావుడితో రాజకీయ వాతావరణం పూర్తిగా మారిపోయింది. గ్రామ ప్రజల్లోనూ బీజేపీపై స్పష్టమైన ఆసక్తి, ఉత్సాహం కనిపించిందని స్థానికులు చెబుతున్నారు. ఈ సందర్భంగా నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ టీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి పాలనపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. సర్పంచ్ గెలుపు కోసం తాను రాత్రింబవళ్లు కష్టపడ్డానని, కానీ గెలిచిన తర్వాత గ్రామాభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. మేడ్చల్ ఎమ్మెల్యేగా మల్లారెడ్డి అనేకసార్లు గ్రామానికి వచ్చినప్పటికీ ఒక్క రూపాయి అభివృద్ధి పనులు కూడా జరగలేదని, సర్పంచ్--ఎమ్మెల్యే ఇద్దరూ కలిసి ప్రజలను మోసం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు సమాధానం చెప్పలేని పరిస్థితి రావడంతోనే బీఆర్ఎస్‌ను వీడి బీజేపీ వైపు అడుగులు వేయాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. గ్రామంలో నెలకొన్న అభివృద్ధి లోపం, నాయకత్వ అహంకారం, అవినీతి ఆరోపణలే ఈ రాజకీయ మార్పుకు ప్రధాన కారణాలుగా మారాయని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో కార్యకర్తలకు గుర్తింపు లేకపోవడం, ప్రజా సమస్యలను పట్టించుకోకపోవడమే బీఆర్ఎస్ నుంచి వరుస నిష్క్రమణలకు దారితీస్తోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమంలో మాట్లాడిన విక్రమ్ రెడ్డి, బీఆర్ఎస్‌లో కష్టపడే కార్యకర్తలకు విలువ లేకుండా పోయిందని విమర్శించారు. మల్లారెడ్డి లాంటి నాయకుల అహంకారం, వైఫల్యాలే ఆ పార్టీ పతనానికి కారణమవుతున్నాయని అన్నారు. ప్రజలు స్పష్టంగా మార్పు కోరుకుంటున్నారని, ఈటల రాజేందర్ గారి నాయకత్వంలో ఈసారి ఎల్లంపేట మున్సిపాలిటీలో బీజేపీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికలకు ముందే ఇంత పెద్ద సంఖ్యలో కీలక నేతలు బీజేపీలో చేరడం ఎల్లంపేట రాజకీయాల్లో కీలక మలుపుగా మారింది. ఒకవైపు బీఆర్ఎస్ బలహీనపడుతుండగా, మరోవైపు బీజేపీ గ్రామంలో వేగంగా విస్తరిస్తూ రాజకీయ ఆధిపత్యం దిశగా దూసుకుపోతుందన్న చర్చ ఊపందుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జగన్ గౌడ్ మేడ్చల్ బిజెపి అధ్యక్షురాలు సోమవారం ఇంచార్జ్ శైలజ హరినాథ్, తొమ్మిదవ కౌన్సిలర్ అభ్యర్థి అంకిత రవి నాయక్ ఎల్లంపేట మహిళా అధ్యక్షురాలు పుష్పలత ఎల్లంపేట ఉపాధ్యక్షురాలు విశ్వశాంతి నాయకులు గ్రామ బూత్ అధ్యక్షుడు వెంకటేష్ కొండల్ రెడ్డి ,చంద్రం, బాలరాజు, జయరాం, సిహెచ్ రాజు దేవేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి ,ప్రవీణ్ ,మల్లేష్,అశోక్, రాజు నాయక్ ,లలిత ,అనసూయ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఎల్లంపేట్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ జోరు ప్రచారం

## - అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించిన వజ్రేశ్ యాదవ్, సుధీర్ రెడ్డి



**మేడ్చల్, ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని పార్టీ జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. బుధవారం ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని రాజ బొల్లారం, రాజ బొల్లారం తండా, ఘనాపూర్, రావల్కోల్, సోమారం, ఎల్లంపేట వార్డులలో ఎన్నికల ప్రచారంలో ఎలక్షన్ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందని ఓట్లు అడుగుతున్నారని అన్నారు. ప్రజల ఓట్లతోని గెలిచి ప్రజా సమస్యలను పట్టించుకోకుండా వ్యాపారాలను అభివృద్ధి చేసుకుంటున్నాడని ఎమ్మెల్యే మల్లారెడ్డి పై తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో నాలుగు గ్యారెంటీలు అమలు చేయడం జరిగిందన్నారు. త్వరలోనే మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని అన్నారు. రేషన్ కార్డు వినియోగదారులకు సన్న బియ్యం అందజేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రావల్కోల్ వార్డు లో వివిధ పార్టీల నుండి భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు రవి ముదిరాజ్, పార్టీ సీనియర్ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, మణికంఠ,కౌడె మహేష్, శేఖర్ గౌడ్, రామస్వామి, రంజిత్, పానుగంటి మహేష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆశీర్వాదంతో మున్సిపల్ పీఠం కైవసం చేసుకుంటాం

## -పేద ప్రజలనబ ఎన్నో సంక్షేమ పథకాలు
## -పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం
## -కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి
## -తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి:-** తాండూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టణంలోని వార్డు నెంబర్ -35 లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ వార్డ్ కార్యాలయాన్ని జిల్లా పార్టీ అధ్యక్షుడు దారాసింగ్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 35 వ వార్డు నుంచి పోటీలో ఉంటున్న అభ్యర్థి అఫ్షామానియ నూర్ అహ్మద్ , అలాగే వార్డు నెంబర్ -2 ప్రత్యుష మెహన్ లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.తాండూర్ పట్టణ ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకీ ఓటేయ్యాడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకోసం అనేక సంక్షేమ ఫథకాలు అందించిన ఘనత మా ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పారు.రెండెళ్ళ కాలంలోనే తాండూర్ పట్టణానికి దాదాపు రూ 100 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేశామన్నారు. తాండూర్ పట్టణం ప్రధాన కూడలి శివాజీ చౌక్ నుండి మల్ రెడ్డి పల్లి వరకు రూ 2 కోట్ల నిధులతో నూతనంగ సిసి రోడ్డు నిర్మించడం జరిగిందన్నారు.మున్సిపల్ పరిధిలో అమృత్ 2.0 లో భాగంగా దాదా రూ 27 కోట్ల రూపాయలతో శాశ్విత మంచినీటి ( త్రాగునీటి) వాటర్ ట్యాంకులు నిర్మించడం జరుగుతుందన్నారు.గతంలో వర్గపోరుతో తాండూర్ మున్సిపల్ సమావేశాలు కూడ సరిగ్గా నిర్వహించలేదని విమర్శించారు.గత పాలకులు నిర్లక్ష్యంతో మున్సిపల్ సమస్యలను పట్టించుకోలేదని గత రెండేళ్ల కాలంలోనే పూర్తిస్థాయి మార్పు తీసుకువచ్చామని చెప్పారు . తాండూర్ పట్టణ ప్రజలందరూ అధికార పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. అనంతరం వార్డ్ నెంబర్ -35 నుండి ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఇకనుంచి అభ్యర్థుల గెలుపు కోసం అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ వైస్ చైర్మన్ రవీగౌడ్, మాజీ కౌన్సిలర్స్ సర్ధార్ ఖాన్, ఇక్బాల్,ప్రభాకర్ గౌడ్, భీంశంకర్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# నాగలక్ష్మి గెలుపు కోసం నిరంతరం కృషి చేయాలి


## -వార్డు అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలవాలి
## -ప్రచారంలో పాల్గొన్న పైలెట్ రోహిత్ రెడ్డి





**తాండూరు ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి:-** ధనసిరి నాగలక్ష్మి గెలుపు కోసం మీరంతా కలిసికట్టుగా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఒకటో నెంబర్ లో ధనసిరి నాగలక్ష్మి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు. ప్రస్తుతం నాగలక్ష్మి గెలిస్తే మీ వార్డు అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని చెప్పారు. తాండూర్ ముని పురపాలక సంఘం చైర్మన్ పీఠం కూడా మనకే వస్తుందని వాడును అన్ని విధాల అభివృద్ధి చేస్తామని చెప్పారు. ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉండి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని కోంరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మహిళలు ఉన్నారు.

# వికారాబాద్‌లో భారీ ఫ్లాగ్ మార్చ్



**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 04(ప్రజా జ్యోతి):** మునిసిపల్ ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించాలనే లక్ష్యంతో వికారాబాద్ పట్టణంలో పోలీసులు భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు సబ్‌డివిజన్ పోలీసులు పట్టణంలోని ప్రధాన రహదారులు, సమస్యాత్మక ప్రాంతాలు, జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. ఈ సందర్భంగా డీఎస్పీ ఎన్. శ్రీనివాస్ రెడ్డి, టౌన్ ఇన్స్పెక్టర్ కే. రఘు కుమార్ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏవైనా అవాంఛనీయ ఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో సబ్‌డివిజన్ పోలీసులు, టౌన్ పోలీస్ సిబ్బంది, ఏఆర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కారెక్కిన గాజీపూర్ మాజీ ఎంపీటీసీ వెంకటేష్ చారీ

## -గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి



**పెద్దేముల్ ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి :-** పెద్దేముల్ మండలం గాజీపూర్ మాజీ ఎంపీటీసీ వెంకటేష్ చారి బుధవారం రోజు తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పని చేసే కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. తాండూరు మున్సిపాలిటీలో జరిగే ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమములో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విఠల్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు రమేష్, జనార్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ వీరప్ప,ఉప సర్పంచ్ ఎల్లప్ప, చిన్న సంగు, ముస్తఫా, లాలు, అంజి, వెంకట్ గౌడ్,కృష్ణ, వెంకట్, తదితరులు ఉన్నారు.

## సీనియర్ మహిళ షూటింగ్ బాల్ పోటీలకు బివికారాబాద్ జిల్లా నుండి జాతీయస్థాయికి

### -మట్టిలో మాణిక్యంఎం స్వాతిక ఎంపిక



**బషీరాబాద్ ఫిబ్రవరి 04 ప్రజాజ్యోతి** వికారాబాద్ జిల్లా నుండి జాతీయస్థాయికి సీనియర్ మహిళా షూటింగ్ బాల్ పోటీలకు మట్టిలో మాణిక్యం ఏం స్వాతిక ఎంపికైందని మహాత్మ జ్యోతిబాపూలే ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలిపారు. మహాత్మ జ్యోతి బాపూలే బీసీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల బషీరాబాద్ లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఏం స్వాతిక జాతీయస్థాయి సీనియర్ మహిళ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైంది జనవరి 17 18 తేదీల్లో తాండూరులో జరిగిన రాష్ట్రస్థాయి సౌత్ జోన్ సీనియర్ మహిళ షూటింగ్ బాల్ పోటీల్లో వికారాబాద్ జిల్లా తరఫునుంచి పాల్గొన్న ఎం స్వాతిక ప్రతిభ వంతమైన ఆటతీరుతో ఆకట్టుకొని జాతీయస్థాయి పోటీలకు ఎంపికైందని పాఠశాల ప్రిన్సిపల్ రూపా రాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఉట్టిపల్లి గ్రామం దోమ మండలం వికారాబాద్ జిల్లా చెందిన ఎం స్వాతిక ఫిబ్రవరి ఆరు నుంచి తొమ్మిదవ తేదీ వరకు తిరుపతిలో జరిగే జాతీయస్థాయి మహిళ షూటింగ్ బాల్ పోటీలో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించనుంది, జాతీయస్థాయికి ఎంపికైన స్వాతికను పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ జ్యోతి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, శుభాకాంక్షలు తెలియజేశారు, తల్లిదండ్రులు స్నేహితులు బంధువులు గ్రామస్తులు సంతోష వ్యక్తం చేశారు.

## నేషనల్ షూటింగ్ బాల్ ట్రోనీకి కేజిబివి విద్యార్థిని ఎంపిక

### -హర్షం వ్యక్తం చేసిన పాఠశాల ప్రత్యేక అధికారి ఆశలత



**తాండూరు ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి:–** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం( కె.జి.బి.వి) కస్తూరుబా గాంధీ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థిని ఇందు జాతీయ స్థాయిలో జరిగే సీనియర్ బాలికల షూటింగ్ బాల్ ట్రోనీలో తలపడేందుకు ఎంపికైందని పాఠశాల ప్రత్యేక అధికారి ఆశలత వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి ఆశలతా, పీ ఈ టి బాలమణి మాట్లాడుతూ జనవరి17,18 తేదీలలో తాండూరు పట్టణంలో జరిగిన రాష్ట్ర స్థాయి సౌత్ జోన్ సీనియర్ బాలికల షూటింగ్ బాల్ పోటీలో కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల కు చెందిన విద్యార్థిని హిందూ (ఇందు) అనే విద్యార్థిని పాల్గొని ప్రతిభ కనబరిచారు. జాతీయ స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక చేసే ప్రక్రియలో భాగంగా ఇందు అనే విద్యార్థిని ఎంపికైనట్లు ప్రకటించడం జరిగిందని చెప్పారు. దీంతో విద్యార్థిని తల్లిదండ్రులు మరోనీ భాయ్, రాజు, పాఠశాల సిబ్బంది బాలికను అభినందించారు . విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర కీలకంగా ఉంటుందని చెప్పారు. విద్యార్థుల్లోని నైపుణ్యతను వెలికి తీయడంలో ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థుల్లో కూడ ప్రతిభవంతులు ఉంటార అనడానికి ఇదే నిదర్శనం అన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

### మాట నిలబెట్టుకున్న సర్పంచ్ యువ నాయకుడు నాగేష్



**బషీరాబాద్ ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం మల్కన్ గిరి గ్రామంలో మాల బుగ్గమ్మ మరణించిన విషయం తెలుసుకొని సర్పంచ్ నగేష్ సర్పంచ్ఎలక్షన్లో సందర్భంలో మా గ్రామంలో ఎవరైనా మరణిస్తే తనవంతుగా 5000 రూపాయలు ఇస్తాని మాట ఇచ్చాను ఆ మాట ప్రకారంగానే వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని చెప్పి 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది. కుటుంబ సభ్యులు సర్పంచ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల నిఘా నీడలో తాండూర్ పట్టణం

### -తాండూరు పట్టణంలో భారీ ఫ్లాగ్ మార్చ్
### -ఈనెల 11 న జరిగే ఎన్నికలపై ప్రత్యేక కార్యచరణ
### -తాండూరు డీఎస్పి నర్సింగ్ యాదయ్య



**తాండూరు ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి :-** ఈ నెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండటం కోసం వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు తాండూరు పట్టణంలోని ప్రధాన రోడ్లపై వివిధ పోలీసు బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఈ నెల 11 జరుగనున్న మునిసిపల్ ఎన్నికలు ప్రశాంత వంతమైన వాతావరణంలో,స్వేచ్ఛాయుతంగా,నిష్పక్షపాతంగా ప్రజలు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని లక్ష్యంతో పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. పట్టణంలోని సాయిపూర్, రాజీవ్ కాలనీ, బద్రేశ్వర టెంపుల్, రైల్వే స్టేషన్ వంటి ప్రధాన రహదారులలో పరిశీలించడం జరిగింది అన్నారు. అదేవిదంగా సమస్యాత్మకమైన ప్రాంతాలు, జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల మీదుగా ఫ్లాగ్ మార్చ్ కొనసాగిందన్నారు. ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలు చేసినా, అసాంఘిక శక్తులు తలదూర్చినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టణంలోని సమస్యాత్మక ప్రాంతాలపై స్థానిక పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.పోలీసు యంత్రాంగం 24 గంటల పాటు అందుబాటులో ఉంటుందన్నారు. ప్రజల రక్షణే తమ ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ గౌరవించి శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని ప్రజలను కోరారు.ఈ ఫ్లాగ్ మార్చ్‌లో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్,రూరల్ సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి,సబ్ డివిజన్ పోలీస్ లు, ఎఆర్ పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ హామీ మోసం

### - స్పీకర్ ఉన్న పట్టణంలో అభివృద్ధి శూన్యంగా ఉంది
### - శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదన్ చారి
### కాంగ్రెస్ విధానాలపై ప్రజలు ఆలోచించాలి
### -- డా. మెతుకు ఆనంద్




**వికారాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 04(ప్రజా జ్యోతి):** తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదన్ చారి తీవ్ర ఆరోపణలు చేశారు. వికారాబాద్‌లో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని రెసిడెన్షియల్ పాఠశాలల్లో దారుణ పరిస్థితులు నెలకొన్నాయని, కనీస వసతులు లేక విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆరు నెలల్లోనే రాష్ట్రంలో శాశ్వతంగా కరెంటు సమస్యను పరిష్కరించిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. వికారాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున బలపరిచిన వార్డు సభ్యులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని గుర్తించి పార్టీ అభ్యర్థులకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. వికారాబాద్ రైల్వే లైన్ ప్రజలకు శాపంగా మారిందని, శాసనసభాపతి ఉన్నా పట్టణంలో అభివృద్ధి శూన్యంగా ఉందని విమర్శించారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను బీఆర్ఎస్ తప్పకుండా గుర్తిస్తుందని స్పష్టం చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి ఎస్సీలు ఎందుకు ఓటు వేయాలనే విషయంపై ప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. రిజర్వేషన్లను మార్చి తమ కుటుంబాలకు అనుకూలంగా మలిచిన పార్టీ కాంగ్రెస్‌నే అని ఆరోపించారు. ముస్లిం ప్రజలకు ఒక్క డైరెక్టర్ పదవినీ ఇవ్వలేని పార్టీపై ప్రజలు ఆలోచన చేయాలని సూచించారు. వికారాబాద్ మున్సిపల్‌లో బీసీలకు ఉండాల్సిన 15 శాతం రిజర్వేషన్‌ను తగ్గించి, బీసీల హక్కులు కాని వారికి 8 శాతం కేటాయించడం అన్యాయమని విమర్శించారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ కూడా ఇప్పటివరకు అందడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ సభ్యులు ఎన్. శుభప్రద పటేల్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగేందర్ గౌడ్, వికారాబాద్ పట్టణ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గాజీపూర్ లో సీసీ కెమెరాల నిఘా



### -ఎస్సైని సన్మానించిన గ్రామస్తులు
### -సీసీ కెమెరాలతో భద్రత పెరుగుతుంది
### -పెద్దేముల్ ఎస్సై శంకర్
### -గ్రామ సర్పంచ్ హేమలత లాల్ రెడ్డి

**పెద్దేముల్ ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం గాజీపూర్ గ్రామంలోని చౌరస్తా, ప్రధాన ప్రాంతాల వద్ద గ్రామ గ్రామస్తుల సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ హేమలత లాల్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమానికి పెద్దేముల్ ఎస్సై శంకర్ ముఖ్య అతిథిగా హాజరై సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై వివరించారు. గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుతో ఎలాంటి సమయంలోనైనా భద్రతపరమైన వ్యవస్థగా పనిచేస్తాయని చెప్పారు. అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ పెద్దేముల్ ఎస్సై శంకర్ సూచనల మేరకు బుధవారం రోజు గ్రామ పెద్దల సమక్షంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో గాజీపూర్ మాజీ కోఆప్షన్ సభ్యుడు నసిరుద్దీన్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రకాశ్ రెడ్డి, బంగారు నర్సిములు, విష్ణువర్దన్ రెడ్డి, పి శ్రీనివాస్ రెడ్డి, పి నాగార్జున రెడ్డి,బిచ్చన్న, బీరప్ప, కృష్ణ, మెకానిక్ వీరారెడ్డి, వెంకటయ్య, వీరప్ప, ఉన్నారు.